THE ANDHRA PATRIKA MADRAS

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్ ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం : నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల పోస్టు బాక్సు 212, మద్రాసు-1

ఆంధ్రపత్రిక

3182U0

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోపతండములుగ వచ్చి చూచుచున్నారు
యువ వారి
టింగ్‌రంగ
దర్శకుడు బి ఎ సుబ్బారావు

Regd. No M, 1118 సంపుటం 39 సంచిక 76 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 16-6-1952 వెల 1 అణా హాలీ 0-1-2

ఆహారక్షామస్థితి క్రమంగా తొలగిపోతున్నదని నెహ్రూ ఆశాభావం

విస్తారంగా ధాన్యం సిల్వలు

మద్రాస్ రాష్ట్రంలో తిరిగి కంట్రోల్‌తో నిమిత్తం వుండదని విశ్వాసం

పంటల పోటీపట్టు రైతులు ఉత్సాహంచూపాలని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 14 ఇండియాలో ఆహారోత్పత్తి క్రమేపీ అభివృద్ధికి వస్తున్న సూచనలు కనిపిస్తున్నాయనీ, పరిస్థితి ముందుముందు బాగుపడగల దనడానికి ఎంతమాత్రం సందేహం లేదని ప్రధానమంత్రి నెహ్రూ ఈ రాత్రి రేడియో ప్రసంగంలో తెలియజేశారు

పండిట్ నెహ్రూ ప్రసంగం యొక్క సారాంశం ఇది - "అనేక నెలలతర్వాత మళ్ళీ ఇవాళ మీతో రేడియోలో మాట్లాడానికి నాకు సావకాశం లభించింది ఈవడిమికాలంలో జరిగిన వివిధ సంఘటనల గురించి ముఖ్యంగా ఆహార పరిస్థితిగురించి మీతో ఇప్పుడు నేను ముచ్చటించబోతున్నాను ఇంకా ఒకటి రెండు వారాలాగి, ఆహార పరిస్థితిగురించిన వివరాలన్నీ కిదాయ్‌గారు పూర్తిగా సేకరించుకొని వచ్చిన ఎమ్మటే ఈ ప్రసంగం చేసి వుంటే బాగుండేది కాని రేడియో ప్రసంగానికి తేదీ ఇదివరకే నిర్ణయించబడి వున్న కారణం చేత ఇవాళే ఈ ప్రసంగం కానిస్తున్నాను కేంద్రప్రభుత్వ ఆహార శాఖామంత్రి కిదాయ్‌గారు వివిధ రాష్ట్రాలలోను పర్యటనచేసి స్థానిక మంత్రులతో సంప్రతింపులు జరిపి ఆయా ప్రాంతాల తాలూకు ఆహార పరిస్థితిని గురించినవివరాలు స్వయంగా భోగట్టా చేస్తున్నారు

ఆయన ఈ పర్యటన యింకా సమాప్తంకాలేదు అందువల్ల, నా ఈ ప్రస్తుత ప్రసంగంలో రాష్ట్రాలను గురించిన భోగట్టా అంతా మీకు తెలియబరచటం సాధ్యంగాదు నేనిప్పుడు కొత్తవిషయాలంటూ ఏవీ చెప్పడంచబోక పోయినా, దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి నా మనోభిప్రాయం లేమో స్థూలంగా తెలియబరచ గోరుతున్నాను

అనేక సంవత్సరాలబట్టీ ఆహార ధాన్యాలకు మనం ఎంత ఇబ్బందులు పడుతున్నదీ మీరు ఎరిగిందే ప్రపంచ సంగ్రామం, దేశవిభజన, భూకంపాలు అతివృష్టి అనావృష్టీ, వీటి అన్నిటి మూలంగా దేశంలో తిండిగింజలకు తీవ్రమైన కొరత ఏర్పడింది తక్కిన వస్తువులమాట ఎలావున్నా ఆహారం అనేది అందరికీ కావలసిన ముఖ్యాతి ముఖ్యమైన వస్తువు ప్రజల ఈ ముఖ్యావసరాన్నే మనం తీర్చలేక పోయినట్లయితే దేశం మరి ఎందులోను గూడా అభివృద్ధి సాధించ గలగటం కల్ల

గడచిన కొలది సంవత్సరాలుగా విదేశాలనుంచి మనం ఎంతో డబ్బు ఖర్చుచేసి గోధుమలు బియ్యం జొన్నలు మొదలైనవి దిగుమతి చేసుకుంటున్నాము రాయలసీమలోను పైనూరులోను, బెంగాలులో సుందర్బన్స్‌లోను, ఉత్తర ప్రదేశ్ తూర్పు భాగంలోను, పంజాబ్‌లో హిస్సార్ జిల్లాలోను, అజ్మీర్‌లోను గుజరాత్ సౌరాష్ట్రాలలోను తిండికి ఇప్పటికీ కొరతగా నేవుంది. ఇందుకు తోడు దేశంలో అనేక ప్రాంతాలలో మంచి నీడుకూడా కరువైపోయింది

మద్రాసులో రాయలసీమవంటి కొన్ని జిల్లాలు మరీ దౌర్భాగ్యానికి గురి అయాయి అక్కడ నాలుగేళ్లుగా వర్షం అనేమాటలేదు రాయలసీమ ప్రజలకు కరువునివారణ కార్యక్రమంలో సహాయపడేందుకు భారత ప్రభుత్వం అక్కడికి సైన్యాన్ని గూడా పంపించింది మన సైనికులు అక్కడ సాగించిన కార్యకలాపాలను బట్టిచూస్తే భారతీయ సైన్యం దేశ రక్షణ దక్షమైనదేకాక నిర్మాణ కార్య నిర్వహణా సమర్థ మైనదనిగూడా స్పష్టమైంది రాయలసీమలో ప్రభుత్వం కరవు నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి పరిస్థితులను అదుపులోకి తెస్తూన్నంతలో హఠాత్తుగా వర్షం కురిసి నేల చల్లబడ్డది రాయలసీమకు నాలుగేళ్లుగా పట్టుకున్న దుర్దశ ఇంతటితో పూర్తిగా తొలగి పోగలదని ఆశిదాం ఈ విధంగా దేశపరిస్థితులు మొత్తం మీద క్లిష్టంగా వున్నప్పటికీ ప్రభుత్వంవద్ద తగినంత ధాన్యం నిలవ

(2-వ పేజీ చూడుడు)

రాష్ట్రప్రభుత్వ ఆదాయాభివృద్ధికి వచ్చే బడ్జెటులో కొత్తపన్నుల విధింపు

కడపసభలో రాజాజీ సూచన

కడప, జూన్ 14 మద్రాసు ముఖ్యమంత్రి శ్రీమాన్ సి రాజగోపాలాచారిగారు, ఇవ్వాళ ఇచట మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగసభయం దుపన్యసిస్తూ, రాష్ట్రప్రభుత్వం వచ్చే బడ్జెటులో కొత్త పన్నులు విధింపదలచినట్లు సూచనగా చెప్పారు

బడ్జెటులో కొత్తపన్ను లుంటాయన్న సంగతి, ప్రజలకు ఆకస్మికంగా తెలియకుండా, ముందుగానే చెబుతున్నానని కాబట్టి, యీపన్నులు చెల్లించడానికి సిద్ధంగా ఉండండని, ముఖ్యమంత్రి హెచ్చరించారు అయితే యీపన్నులు ప్రజలకి శక్తికి మించినవిగా ఉండవని హామీ యిచ్చారు "వీటిని మీరు చెల్లించడానికి యిష్టపడకపోతే మేము ప్రభుత్వాన్ని యేలా నిర్వహించగలమో చెప్పండి" అని ప్రశ్నించారు

రాజాగోపాలాచారిగారు పబ్లిక్ వర్క్సుమంత్రి రంగారెడ్డిగారితో కలసి ఎక్స్‌ప్రెస్‌లో అనంతపురం నుండి బయలుదేరి గుత్తిమీదుగా యీ మధ్యాహ్నం యిచటికి వచ్చారు జిల్లాకలెక్టరు పి సి కేశవ్, పోలీసు సూపరింటెండెంటు జి రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి శేషయ్యశెట్టి జిల్లాబోర్డు అధ్యక్షుడు టి పుల్లారెడ్డి, అనేకమందిఉద్యోగులులు ప్రజాప్రముఖులు ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చారు జిల్లాబోర్డు అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ శేషయ్యశెట్టిగారు, ముఖ్యమంత్రి గారికి పూలమాలలు వేశారు తరవాత స్థానిక కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు తదితరులు పూలమాలలు వేశారు రాజాజీగారు ముకిలితహస్తాలతో అశేష ప్రజానీకం అభినందనలకు కృతజ్ఞత తెలిపారు ఆఎమ్మట స్టేషన్ నుంచి, కారులో బయలుదేరి, ట్రావెలర్స్ బంగాళాకు వెళ్లారు రంగారెడ్డి గారు స్వగృహానికి వెళ్లారు

పాయంత్రం రాజాజీ తనను చూడవచ్చినవారికి దర్శనమిచ్చారు రాయబారవర్గం, విజ్ఞాపనలను స్వీకరించి, వారి సాధక బాధకాలను తెలుసుకొన్నారు

సాయంత్రం, మున్సిపల్ హైస్కూలు ఆవరణలో బహిరంగసభ యేర్పాటు చేయబడింది సభకు వేనవేలుగా జనంవచ్చారు ఇంత మహాజనం ప్రశాంతంగా కూర్చొని, తన ఉపన్యాసాన్ని నిశ్శబ్దంగా విన్నందుకు రాజాజీ చాలా మెచ్చుకొన్నారు మనం విమోచనేర్పుకొన్న నేర్పుకోక పోయినా, ప్రబోధమైన బహిరంగ సభలను, పక్కటి క్రమశిక్షణతో, జరపడం నేర్చుకొన్నాము" అని ఆచార్యులు గారన్నారు

రాజాజీ తమ ఉపన్యాసంలో పన్నుల విషయం ప్రస్తావిస్తూ యిలా అన్నారు

"పన్నులద్వారా లభించే ప్రభుత్వ ఆదాయానికి ఒక పరిమితి ఉన్నదన్న సంగతి గమనించాలి ప్రపంచంలో ఏదేశప్రభుత్వమైనా పన్నులద్వారా ఖర్చుచేయగలిగేది పన్నులద్వారా వచ్చే ఆదాయం మాత్రమే, ఊరికే కరెన్సీనోట్లు అచ్చువేసే ప్రభుత్వాలు కొన్ని లేకపోలేదు అయితే అవద్దతి ప్రజలకు వినాశకరంగా పరిణమిస్తుంది మీరు ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు అపరం చేస్తే ఊరికే కరెన్సీనోట్లు అచ్చువేసి గూప పంచిపెట్టినా పెట్టవచ్చు అంతటితో ధరలు 5 రెట్లుగాను 100 రెట్లు పెరగడం తధ్యం ప్రతివ్యక్తి నిర్బంధంగా పనిచేసితీరాలని కమ్యూనిస్టులు శాసిస్తారు బలవంతంగా మిమ్మల్ని పనికి లాక్కుపోతారు ప్రభుత్వం ఖర్చుచేసే డబ్బంతా మీనుండి పన్నులద్వారా లభించేదప్రభుత్వాదాయాన్ని అభివృద్ధిచేసేందుకు ధనవంతులపై ఎక్కువపన్నులు [illegible] లని కమ్యూనిస్టులంటారు కాని [illegible] ధనవంతులపై ఎక్కువపన్నులు వేసినా పన్ను లెక్కువసే భర్యాబు తప్పదు నిజానికి ప్రస్తుతం ధనవంతులపై పన్నులభారం అధికంగా నే ఉంది అని అన్నారు

కొత్తపన్నులు చూచి భయపడవద్దని చెబుతూ, ప్రజలకి క్రికి మించిన పన్నులు వేయడం జరగదని రాజాజీ హామీయిచ్చారు "గాడిద ఎంతబరువు బట్టలమీద మోస్తుందో అంత బరువు మాత్రమే వేస్తాం అసలు మూటనే వేయకుంటే, బట్టలు ఉతకడం సాధ్యంగాదు గదా అందుకనే పన్నులువేయడం అవసరమైంది తగినంత వ్యవధి యిచ్చి యీ పన్నుల సంగతి ముందుగానే మీకు చెబుతున్నాను కాబట్టి, వీటిని చెల్లించడానికి సిద్ధంగా ఉండండి మనం ఎన్నో ప్రాజెక్టులు కట్టుకోవాల్సి ఉన్నది వీటన్నింటికి డబ్బెక్కడ కేగలం దొరికి నంత మటుకూ ఢిల్లీనుంచి డబ్బు సంపాయించగానికి శాయశక్తుగా ప్రయత్నిస్తాను అయితే ఢిల్లీకి గూడా కొన్ని యిబ్బందులున్నాయని డబ్బు యివ్వడానికి గూడా కొంత పరిమితి ఉన్నదని గమనించాలి ఢిల్లీనుంచి ఎంత తేగలనో అంత తెస్తాను అలాగే ధనవంతులనుండి ఎంత సంపాదించగలనో అంత సంపాదించి తెస్తాను ఆవుకు మేత వేసి పాలు ఎతుకుకోవాం ధర్మంకాని, మేత వేయకుండా ఆవును

(2-వ పేజీ చూడుడు)

మానవ వినియోగానికి అణుశక్తి: ట్రూమన్ ప్రకటన

గ్రోటన్, జూన్ 14: అణుశక్తితో నడిచే పవర్‌రీ నిర్మాణం అమెరికాలో దాదాపు పూర్తి అయిందనీ మానవుల ఉపయోగానికి అణుశక్తిని వారడం సాధ్యమయిందనీ ప్రెసిడెంట్ ట్రూమన్ నేడిక్కడ ప్రకటించారు

అణుశక్తి పవర్‌రీను అడుగుభాగపు నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు ఈ పవర్‌రీనుకు నాటిలస్ అని పేరుపెట్టబడ్డది

"ఈ పవర్‌రీన్ ఎప్పుడు పనిచేయటం మొదలుపెడుతుందో చెప్పలేను అణుశక్తితో నడిచే వర్తకనౌకలకూ, విమానాలకూ ఇది నాంది అని చెప్పవచ్చును ఈ యంత్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయటానికి ప్రయత్నం జరుగుతుంది, అని ఆయన వివరించారు

చెరువులకింద పంటద్వారా హైద్రాబాద్ అంతటా విరివిగా అధికాహారోత్పత్తి కార్యక్రమం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైద్రాబాదు, జూన్ 14 భారతప్రభుత్వం ఇచ్చిన అప్పును గ్రహించి హైద్రాబాదు ప్రభుత్వం 1840 పంట చెరువులను బాగుచేసి, 14 లక్షల 18 వేల టన్నుల వరి ధాన్యం అదనంగా పండే నేలను సాగులోకి తీసుకువచ్చింది

ఇదిగాక భారత ప్రభుత్వం సహాయంతో మరో 2800 చెరువులను 2 కోట్ల రూపాయల ఖర్చుతో బాగుచేసి 1 లక్ష 25 వేల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని హైద్రాబాదుప్రభుత్వం ఒక పథకం వేసింది ఆ పథకాన్ని భారతప్రభుత్వం ఆమోదించింది

హైద్రాబాదు రాష్ట్రంలో ఆహారధాన్యాల సేద్యాన్ని పెంపుదల పొందించడానికి ఈ ప్రయత్నాలే గాక ఇంకా ఇతర ప్రయత్నాలు గూడా జరుగుతున్నాయి ప్రభుత్వం పబ్లిక్‌లీలు ఇచ్చి 3 వేల దాకా పంట బావులను త్రవ్వించదలచుకున్నది ఈప్రయత్నం ఫలితంగా మరో 15 వేల ఎకరాలు సాగుక్రిందకు వస్తాయి అంతేగాక రైతులకు మేలిరకం విత్తనాలను సరఫరాచేయడం ద్వారా గూడా ధాన్యం దిగుబడిని ఎక్కువ చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఇంతకరకు దాదాపు 1 లక్ష 50 వేల ఎకరాల భూమిలో ఈ విత్తనాలతో సేద్యం జరుగుతున్నది. ఈ సంవత్సరాంతానికి కొన్నిలక్షల వంతే నేలలో 6 లక్షల ఎకరాలకు ఇట్టి కొత్త విత్తులను ప్రభుత్వం సరఫరా చేయదలచుకున్నది

హైద్రాబాదు రాష్ట్రంలో 1951-52 లో ఆహార ధాన్యాలు పాసు అవుతున్న నేలకు అదనంగా 12 లక్షల 7 వేల ఎకరాలు చేర్చబడినాయి ఇందువల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి మరో లక్ష 76 వేల టన్నులు పెరిగింది రాష్ట్రంలోవున్న 70 లక్షల ఎకరాల బంజరు నేలలోను దాదాపు 25 లక్షల ఎకరాలు జరిగిన రెండు సంవత్సరాల్లో సాగులోకి తీసుకురాబడ్డాయి 1955-56 నాటికి మిగిలిన బంజరునేలయంతా సేద్యం అవుతుందని అంచించబడుతున్నది

హైద్రాబాదు వ్యావసాయక శాఖ డైరెక్టరు శ్రీ పి డి నాయర్ నేడు జారీచేసిన కరపత్రంలో ఈ అన్ని విషయాలు వెల్లడి చేయబడ్డాయి వీటితోపాటు రాష్ట్రంలో ప్రతిపంట ఏ విధంగా అభివృద్ధి పొందిందిగూడా ఆయన ఈ కరపత్రంలో వివరించారు ప్లానింగు కమిషన్‌వారు 1955-56 నాటికి ప్రతిపంట క్రిందకు 6 లక్షల ఎకరాల నేలను అదనంగా తీసుకురావాలని 88 వేలు చేర్చ అదనపుపంట చూపెట్టాలని ఒక ప్రమాణం నిర్ణయించారు

అంతే ఆ ప్రమాణాన్ని హైద్రాబాదు 12 నెలల్లోనే సాధించినట్లు ఈ కరపత్రంలో తెలుస్తున్నది దాదాపు 47 లక్షల 45 వేల ఎకరాల ప్రతిపాలాలకు 49471 పట్టాల సేలివిత్తులు సరఫరా చేయబడాయి వ్యవసాయ శాఖవారి ఈ కృషివల ప్రతిపండించే రైతులకు నిదుసు 1 కోటి 50 లక్షల రూపాయల ఆదాయం అదనంగావచ్చి వున్నట్లు లెక్కలు కన్పిస్తున్నాయి ఇంతేకాక హైద్రాబాదు ప్రభుత్వం పంటలకు పురుగు తెగుళ్లు సంప్రాప్తంకాకుండా తగిన యత్నాలు జరుపుతున్నది ఒక్క నిదుసు యీ పురుగు తెగుళ్లను మాప్పడానికి 3 లక్షల 64 వేల రూపాయలు మందులకుగాని దాన్ని చల్లించేందు కయ్యే కూలీ నిమిత్తంగాని ఖర్చు పెట్టింది ఏతత్పరితంగా 16 వేల టన్నుల ఆహారధాన్యాలు పురుగులవాత పడకుండా దక్కాయి ఖరీదు కడితే, 40 లక్షల రూపాయలు వృధా కాకుండా రైతులకు తేలివచ్చినట్లు చెప్పవలసి వుంటుంది

ఇవిగాక ఉపాహారపుపంటలను పెంపొందించడానికి తగు ప్రయత్నం జరుగుతున్నట్లు శ్రీ కాయర్ ఈ కరపత్రంలో పేర్కొన్నారు కజ్జపెండలం కూర్కా (అంటే చైనా బంగాళాదుంప) మొదలైన పంటలకు జనాదరం కల్గేట్టట్లు చేయడానికి కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు

భారతదేశానికి అమెరికా సాంకేతిక సహాయం

ఆనకట్టలు, విద్యుచ్ఛక్తికర్మాగారాల నిర్మాణ ఒప్పందంపై ఉభయుల సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 14 ఇండో-అమెరికన్ సాంకేతిక సహకార పథకం వ్యాప్తికి లోబడివున్న ఒక వప్పందంపై నేడు అమెరికా భారతదేశ ప్రతినిధులు సంతకాలు చేశారు ఈ పథకాన్ని అనుసరించి భారత దేశంలో ఆనకట్టలు, ఇరిగేషన్‌కాల్వలు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కర్మాగారాలనిర్మాణంలోతోడ్పడే సాంకేతిక శాస్త్రజ్ఞులను యంత్ర పరికరాలను, నమూనాలను అమెరికా అందజేస్తుంది

ఈ సాంకేతిక సహాయ పథకం క్రింద యిదివరలో 10 వప్పందాలపై సంతకాలు జరిగివుండెను ఇది 11వ వప్పందము ఈవార ప్రారంభంలోనే రెండు వప్పందాలపై సంతకాలు జరిగివుండెను ఈ వప్పందాల్లో ఒకటి మలేరియా నివారణకు సంబంధించినది రెండవది రాజపుటావా ఎడారి విస్తరణను అరికట్టడానికి ఆటవిక పరిశోధన చేయడానికి సంబంధించి వున్నది ఈ వప్పందాలపై సంతకాలు జరగడంతో ఇండో-అమెరికన్ సాంకేతిక సహకారనిధికి అమెరికా చెల్లించిన 5 కోట్లడాలర్ల కేటాయింపు పూర్తి అయింది ఈ నిధినుండి భారత ప్రభుత్వం యిచ్చే మొత్తం 11 కోట్ల రూపాయలు ఈ వప్పందాలన్నిటిమీద భారత ప్రభుత్వ పక్షాన శ్రీ పి సి భట్టాచార్యగారు అమెరికన్ ప్రభుత్వ పక్షాన క్లిఫర్డు విల్సను సంతకాలు చేశారు

భారత దేశమునందలి మలేరియా నివారణ సంస్థలను బలపరచడం మలేరియా నివారణకు సంబంధించిన వప్పందము యొక్క ఉద్దేశ్యమై వున్నది ఈ సంస్థల శిబ్బందిని హెచ్చిస్తారు భారత మలేరియా నివారణ సంస్థలో యెక్కువ పౌకర్యాలు కలిగిస్తారు అమెరికా ప్రవీణులను పంపుతుంది ఇతర విధాలైన సాంకేతిక సహాయంగూడ చేస్తుంది మలేరియా నివారణకు కావలసిన పరికరాలు సప్లయిలు మున్నగు వాటిని పంపుతుంది భారత దేశంలో పని చేస్తున్న అంతర్జాతీయ సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయడం గూడా ఈ పథకం ఉద్దేశ్యము ఈ వప్పందాన్ని అమలు చేయడానికి అమెరికా భారతదేశాలు రెండూకలిసి 6,48 000 డాలర్లు ఖర్చు చేసవి దీనిలో భారతదేశం భరించే రూపాయి ఖర్చు 87 350 రూపాయలు ఈ మొత్తాన్ని శిబ్బంది హెచ్చించడానికి మలేరియా నివారణ సంస్థలో సౌకర్యాలు కలుగజేయడానికి, స్థానికమైన యితర ఖర్చులకు ఉపయోగిస్తారు

అశోక్ మెహతా రాజీనామా

బొంబాయి జూన్ 13 బొంబాయి రేవు ట్రస్టీపదవికి శ్రీ అశోక్ మెహతా ఇచ్చిన రాజీనామాను భారత ప్రభుత్వం అంగీకరించింది

డా॥ పట్టాభిగారికి మధ్యప్రదేశ్ గవర్నర్ పదవి?

పాంచమంత్రి జూన్ 14: కాంగ్రెసు మహాసభ మాజీ అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్యగారిని శ్రీ మంగళదాస్ పక్వాసాగారిస్థానే మధ్యప్రదేశ్ గవర్నరుగా నియమిస్తారని ఇక్కడ బహుధరంగా వినవస్తున్నది ఈ విషయాన్ని అధికారులు ఇంకా ధ్రువపరచలేదు

బీహార్ గవర్నరు

పాట్నా, జూన్ 15 భారత స్టేట్ మంత్రిగా పనిచేసిన రంగనాథ రామచంద్ర దివాకర్ నేడిక్కడ బీహార్ గవర్నర్‌గా పదవీస్వీకార ప్రమాణం చేశారు

వనస్పతి ధరల కంట్రోలు రద్దు

న్యూఢిల్లీ, జూన్ 14 వనస్పతి ధరల కంట్రోలును వెంటనే రద్దుచేయ భారతప్రభుత్వం నిశ్చయించిందని యిక్కడ ప్రకటనజరిగింది ఈ నిర్ణయాన్ని అనుసరించి నూనె తైలాల కంట్రోలతో వివిధ ప్రదేశాల్లో వివిధ రకాల వనస్పతి అమ్మకానికి నిర్ణయించిన గరిష్ఠధరలను రద్దుచేశారు వనస్పతి ఫాక్టరీ ధరలపై (రోకు, చిల్లర గూడు) యికముందు కంట్రోలు వుండదు నూనె తైల పరిశ్రమ విస్తరణపైన మాత్రం కంట్రోలు వుంటుంది

ఇండియా పాకిస్థాన్లలో కాందిశీకులు విడిచి వెళ్లిన ఆస్తి విలువ

తేడాక్రింద సొమ్ము తీసుకోడానికి ఇండియా సూచన: పాకిస్థాన్ నిరాకరణ

న్యూఢిల్లీ జూన్ 14 "ఇండియా, పాకిస్థాన్‌లలో కాందిశీకులు విడిచి వెళ్లిన ఆస్తులలో ముస్లిమేతర కాందిశీకులు విడిచివచ్చిన ఆస్తుల విలువ ముస్లిం కాందిశీకులు ఇండియాలో వదిలి వెళ్లిన ఆస్తులకన్నా ఎక్కువగా ఉన్నందువల్ల, ఆ తేడాను సొమ్ము రూపంలో పాకిస్థాన్ చెల్లించాలని ఇండియా ప్రతిపాదించింది ఆ సొమ్ము పాకిస్థాన్ ఆర్థికస్తోమతునుపట్టి నిర్ణయం చేయవచ్చునని ఇండియా తెలిపింది అయితే యీ సూచనకు పాకిస్థాన్ అంగీకరించనందువల్ల ప్రతిష్టంభన ఏర్పడ్డది" అని భారతప్రభుత్వపు రాజ్యసమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ చెల్లడించారు

"పశ్చిమ పాకిస్థాన్‌లో ఆస్తులు విడిచివచ్చిన వారికి పరిహారాలు ఇస్తానని భారతప్రభుత్వం మాట ఇచ్చివున్నది ఈక్లెయిముల పరిశీలనకు పెద్ద సిబ్బంది పనిచేస్తున్నది జాలుగింట మూడువంతులపని అయింది కాందిశీకులకు ఇచ్చిన చిన్నఅప్పుల వసూలును ప్రస్తుతానికి వాయిదా వేయాలని బక్షీ టేక్‌చంద్ కమిటీ చేసిన సూచనను భారతప్రభుత్వం ఆమోదించింది

కాందిశీకుల ఆస్తి సమస్య కేవలం రెండుదేశాల మధ్యఉన్న ఆర్థిక వివాదమాత్రమే కాదు లక్షలకొలది ప్రజల సుఖసంతోషాలు దానిమీద ఆధారపడిఉన్నవి అందువల్ల పరిష్కారానికి లోగడ చేసిన ప్రయత్నాలు విఫలమైనప్పటికీ పాకిస్థాన్ సహకారాన్ని సంపాదించటానికి ఇండియా ఇకముందుకూడా కృషి చేస్తుంది" అని ఆయన వివరించారు

నెల్లూరులో ఈమధ్య ఎక్కువగా దౌర్జన్యాలు: దొంగతనాలు

పౌరసభలో నిశిత విమర్శ శాంతిభద్రతల రక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

నెల్లూరు, జూన్ 14 ఇటీవలయీ పట్టణంలో దౌర్జన్యములు దొంగతనములు జాస్తిఅవుతున్నందున ప్రజలు మంగనూరు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపి తమ ఆందోళన వెల్లడించారు సభలో అనేకమంది న్యాయవాదులు మున్సిపల్ కౌన్సిలర్లు దౌర్జన్యచర్యలను ఖండిస్తూ ఉపన్యసించారు

ఎప్పటికప్పుడు తగు చర్య తీసుకొంటూ పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సభలో ఒక కమిటీని నియమించారు ఈ కమిటీలో యితరులనుకో ఆప్ చేసుకొనే అవకాశం కల్పింపబడింది

పట్టణంలో ఉన్న యువజన సంఘాలు, రాష్ట్రీయ స్వయంసేవకులు తనసహాయం చేయాలని అర్థిస్తూ సభవారు తీర్మానించారు

వీదివారికి 'భీతుకగృహం' నిర్మించవలసిందిగా అర్థిస్తూ మరో తీర్మానం చేశారు ఈ తీర్మానాలను ఖండవల్లి కృష్ణారావు ఎం ఎల్ ఎ గారు ప్రతిపాదించారు ఎ అనంతరామయ్య, అమంచ గంగాధరం మున్సిపల్ కౌన్సిలర్ మత్తా రాజగోపాలరావు జి వెంకటరెడ్డిగారలు బలపర్చారు సభవారు ఆమోదించారు

నెల్లూరులో దొంగతనాలు

నెల్లూరు, జూన్ 12 తిప్పరాజువారి వీధిలో జమీన్‌రైతు ఆఫీసుకు ఎదురుగుండా వున్న "సరస్వతీలాడ్జి"లో ఈ నెల 9 తేదీరాత్రి దొంగలు ప్రవేశించి అలమారాలో దాచియుంచిన 2 వేల యాభై లను దొంగిలించుటకు ప్రయత్నం చేశారుగాని ఫలించలేదు

ఈ సందర్భములో నెల్లూరుజిల్లా వాసి శేషారెడ్డి కృష్ణాజిల్లావాసి గొల్లపూడి శేషగిరిరావుగార్లను అరెస్టు చేశారు

నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఏ సుబ్బారెడ్డిగారి యిల్లు కిటికీ నుండి గడపెట్టి దండెముపైని బట్టలు లాగుకొనిపోయినారు (స్వ వి)

కరువుదేశాల సహాయానికి అంతర్జాతీయ ధాన్యనిధి

ప్రపంచ ఆహారసంస్థ ఏకగ్రీవ నిర్ణయం

రోము, జూన్ 14 కరువు బాధకు గురిఅయే దేశాలకు సహాయంచేసే నిమిత్తం అంతర్జాతీయ ధాన్యనిధిని ఒకదానిని ఏర్పాటు చేయాలని ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది ఈ సహాయం అతివృష్టి, అనావృష్టి భూకంపాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలతో బాధపడిన దేశాలకు లభిస్తుంది

ఈ ధాన్యనిధిని ఏర్పాటుచేసే విషయమై మూడురకాల సూచనలు చేయబడినవి.

(1) అన్ని దేశాలకూ వాక్కుఉన్న ధాన్యపు నిలవను ఏర్పాటుచేయటం (2) లేదా, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఒకదాన్ని ఏర్పాటుచేసి అవసర సమయాల్లో ఆ డబ్బులో ధాన్యంకొనటం (3) అన్ని దేశాల్లోనూ కొన్ని నిలవలను ఆయా ప్రభుత్వాల ద్వారా ఏర్పాటు చేయించి, కోరినప్పుడు వాటిని ఎవరికి అప్పగించగలరు సే వాగ్దానాలను ఆ ప్రభుత్వాల దగ్గర తీసుకొనటం



10, కణుపులవీధి రాజమండ్రి

ఆంధ్రరాష్ట్రం తంతి తపాలా వర్కర్ల మహాసభ

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, జూన్ 15 ఆంధ్ర రాష్ట్ర తంతితపాలా వర్కర్ల యూనియన్ చతుర్థ మహాసభ ఇవ్వాళ ఉదయం ప్రారంభమైంది. స్వాగతోపన్యాసకుడు శ్రీ వడిపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు యం ఎల్ ఎ ప్రారంభోపన్యాసకులు శ్రీ బి యస్ మూర్తి యం పి గార్లను ఇవ్వాళ ఉదయం ఊరేగించారు. సభకు ఆంధ్రజిల్లాలు వివిధ ప్రాంతాలనుండి రెండువందల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ తెన్నేటి చలపతిరావుగారు స్వాగతమిస్తూ విజయవాడ పూర్వచరిత్రను స్మరించారు.

నేను పోస్టులు డిపార్టుమెంటుకు చెందినవాడిని కాను. పరిపాలనా వ్యవస్థలో ఒకపోస్టలు డిపార్టుమెంటు మాత్రం అవినీతికి అతీతమైందని నా అభిప్రాయం. దోపిడీ చేయాలనే భావం లేకుండా నిజమైన ప్రజాసేవచేస్తున్నది పోస్టలుడిపార్టుమెంటుఒక్కటే. అందువల్ల నేనాపానాభోగినిచూసాం చేయ ఉద్దేశంతో ఆహ్వానసంఘఅధ్యక్షుడుగ ఉండుటకు అంగీకరించాను. సభాధ్యక్షుడుగ నరసింహారావుగారిని ప్రారంభకులుగ శ్రీ మూర్తిగారిని ప్రముఖ వాయకులు ఇద్దరిని ఎంచుకున్నందుకు మహాసభ కార్యనిర్వాహకులను అభినందిస్తున్నాను. వారి ప్రేరణ సలహాలతో ప్రతినిధులు సభాకార్యక్రమమును జయప్రదముగ జరుపుకోగలరని విశ్వసిస్తున్నాను. తంతి తపాలా పని వారల ఇబ్బందులు గూర్చి నాకు అంతగా తెలియదుగాని ఏ డిపార్టుమెంటులోనైనా, ఎవ్వ క్తికైనా ఏ హోదాలోవున్నా జీవనభృతి ఇవ్వాలని నాఅభిప్రాయం. అప్పుడే పని ఎక్కువగా జరుగుతుంది. పరిపాలన సమర్థత తగ్గిపోయిందనే ఈ రోజుల్లో తంతి తపాలాశాఖ ఒక్కటీ మినహాయింపుగ వుండటం ప్రశంసనీయం. ఆంధ్రదేశంలో తంతి తపాలాశాఖ ఇంకా అభివృద్ధి కావలసి వుంది. ప్రత్యేకంగా ఒక సర్కిలు చేయతగినంతగ అభివృద్ధి అయింది. ఇంకా మదరాసు సర్కిల్లో వుంచటం మంచిదికాదు. భావ్యంకాదు. ప్రతినిధులు ఈ విషయాన్ని గమనించి ఘాటుగ ఒక తీర్మానం చేయాలి. ప్రత్యేక సర్కిల్ కార్యాలయముల నిమిత్తం ఉన్నతోద్యోగులవచ్చి భవనములను పరిశీలించవల్సిన్నారు. కాని ఫలితం శూన్యంగవుంది. ఈ విషయంలో ఇకనైనా ఆలస్యం జరుగకుండా చూడవలసిందిగ శ్రీ బి. ఎస్ మూర్తిగారి ద్వారా ఇండియా ప్రభుత్వం కమ్యూనికేషనుల మంత్రిత్వశాఖకు విజ్ఞప్తిచేస్తున్నాను. వారిలో నొకరిగ భావించి పన్ను ఆహ్వానసంఘ అధ్యక్షుని ఎన్నుకొన్నందుకు తంతి తపాలా వర్కర్ల యూనియన్ విజయవాడ శాఖ వారికి రుణ కృతజ్ఞుడను అని శ్రీ చలపతిగారు అన్నారు.

ట్యునీషియా సుల్తాన్‌పై హత్యాప్రయత్నం

ఫ్రెంచివారిపై సుల్తాన్ బంధువు ఆరోపణ

ట్యునిస్, జూన్ 14 ట్యునీషియాలో ఫ్రెంచి రెసిడెంట్ కార్యాలయోద్యోగులు, గూఢచారి దళోద్యోగులు కలిసి ట్యునీషియా సుల్తాన్‌ను విషం పెట్టి హత్యచేయ ప్రయత్నించారని సుల్తాన్ బంధువయిన ఎన్స్ మహమ్మద్ నేడు ఆరోపించారు. నిన్న సాయంత్రం విషప్రయోగానికి ప్రయత్నించి పట్టుబడ్డ ట్యునీషియన్ సుడ్డాలవ్యాపారి మహమ్మద్ అచూరీ ఈ అంశాన్ని తెలియజేసినట్లు ఎన్స్ మహమ్మద్ ప్రకటించారు.

7 గురు ఫ్రెంచి రెసిడెన్సీ ఉద్యోగులు గూఢచారి దళోద్యోగులు కలిసి సుల్తాన్ హత్యకు 50 లక్షల ఫ్రాంకులను లంచాలు మంచిపెట్టారనీ తనకు 775 వేల ఫ్రాంకులు లభించినపనీ అచూరీ ఒప్పుకున్నాడనీ, లిఖితపూర్వక వాంగ్మూలంకూడా తనదగ్గరఉన్నదనీ, ఎన్స్ మహమ్మద్ ప్రకటించారు.

విషప్రయోగం జరగవచ్చు నన్న వార్త ముందుగా తెలియటంవల్ల నిన్న సాయంత్రం రాజభవనందగ్గర తచ్చాడుతున్న అచూరీని రాజభవన రక్షకులు అరెస్టుచేశారు. అతనిదగ్గర తెల్లటి పొడుంతో ఒక పొట్టం దొరికింది. రాజపరిచారకుల్లో ఒకరు దానిని రుచిచూసి, తక్షణం స్పృహతప్పిపడిపోగా అతణ్ణి లేర్పటానికి గంటన్నర పట్టింది. ఆ పొడి పొటాసియం సైనైడ్ అని ఒక కెమిస్టు నిర్ణయించాడు.

అచూరీ ఇప్పుడు తప్పించుకుని పారిపోయినాడనీ అతడిని అరెస్టుచేయవలసిందిగా తాను కోరానని, అయితే పోలీసులు పట్టుకునేదాకా నమ్మకం లేదనీ ఎన్స్ మహమ్మద్ అన్నారు.

మహమ్మద్ కోరికపై ఫ్రెంచి అధికారులు విచారణ జరపుతున్నారు.

నియోదస్తూర్ పార్టీ సభ్యులు నేడు పగలంతా తిరిగి ఈ హత్యాప్రయత్నానికి నిరసనగా హర్తాళ్ చేయిస్తున్నారు.

ప్రజాసభలో ప్రతిపక్ష వర్గాలకు స్థానాలు

ఏకే గోపాలన్‌గారికి ప్రధాన స్థానం

న్యూఢిల్లీ, జూన్ 14 ప్రజాసభలో కమ్యూనిస్టు నాయకుడయిన శ్రీ ఏ కే గోపాలన్‌గారికి ప్రాధాన్యంగా ప్రతిపక్ష వర్గనాయకుడు పదవి ఇవ్వడం ప్రారంభమైంది. ఉపసభాధ్యక్షుడు శ్రీ వడిపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు యం ఎల్ ఎ ప్రారంభకులు శ్రీ బి యస్ మూర్తి యం పి గార్లను ఇవ్వాళ ఉదయం ఊరేగించారు. సభకు ఆంధ్రజిల్లాలు వివిధ ప్రాంతాలనుండి రెండువందల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ముగ్గురు సభ్యులు ప్రధాన కార్యదర్శి శ్రీ తెన్నేటి చలపతిరావుగారు స్వాగతమిస్తూ విజయవాడ పూర్వచరిత్రను స్మరించారు.

నేను పోస్టులు డిపార్టుమెంటుకు చెందినవాడిని కాను. పరిపాలనా వ్యవస్థలో ఒకపోస్టలు డిపార్టుమెంటు మాత్రం అవినీతికి అతీతమైందని నా అభిప్రాయం. దోపిడీ చేయాలనేభావం లేకుండా నిజమైన ప్రజాసేవచేస్తున్నది పోస్టలుడిపార్టుమెంటుఒక్కటే. అందువల్ల సేవాసానాభోగినిచూసాం చేయ ఉద్దేశంతో ఆహ్వానసంఘఅధ్యక్షుడుగ ఉండుటకు అంగీకరించాను. సభాధ్యక్షుడుగ నరసింహారావుగారిని ప్రారంభకులుగ శ్రీ మూర్తిగారిని ప్రముఖ వాయకులు ఇద్దరిని ఎంచుకున్నందుకు మహాసభ కార్యనిర్వాహకులను అభినందిస్తున్నాను. వారి ప్రేరణ సలహాలతో ప్రతినిధులు సభాకార్యక్రమమును జయప్రదముగ జరుపుకోగలరని విశ్వసిస్తున్నాను. తంతి తపాలా పని వారల ఇబ్బందులు గూర్చి నాకు అంతగా తెలియదుగాని ఏ డిపార్టుమెంటులోనైనా, ఎవ్వ క్తికైనా ఏ హోదాలోవున్నా జీవనభృతి ఇవ్వాలని నాఅభిప్రాయం. అప్పుడే పని ఎక్కువగా జరుగుతుంది. పరిపాలన సమర్థత తగ్గిపోయిందనే ఈ రోజుల్లో తంతి తపాలాశాఖ ఒక్కటీ మినహాయింపుగ వుండటం ప్రశంసనీయం. ఆంధ్రదేశంలో తంతి తపాలాశాఖ ఇంకా అభివృద్ధి కావలసి వుంది. ప్రత్యేకంగా ఒక సర్కిలు చేయతగినంతగ అభివృద్ధి అయింది. ఇంకా మదరాసు సర్కిల్లో వుంచటం మంచిదికాదు. భావ్యంకాదు. ప్రతినిధులు ఈ విషయాన్ని గమనించి ఘాటుగ ఒక తీర్మానం చేయాలి. ప్రత్యేక సర్కిల్ కార్యాలయముల నిమిత్తం ఉన్నతోద్యోగులవచ్చి భవనములను పరిశీలించవల్సిన్నారు. కాని ఫలితం శూన్యంగవుంది. ఈ విషయంలో ఇకనైనా ఆలస్యం జరుగకుండా చూడవలసిందిగ శ్రీ బి. ఎస్ మూర్తిగారి ద్వారా ఇండియా ప్రభుత్వం కమ్యూనికేషనుల మంత్రిత్వశాఖకు విజ్ఞప్తిచేస్తున్నాను. వారిలో నొకరిగ భావించి పన్ను ఆహ్వానసంఘ అధ్యక్షుని ఎన్నుకొన్నందుకు తంతి తపాలా వర్కర్ల యూనియన్ విజయవాడ శాఖ వారికి రుణ కృతజ్ఞుడను అని శ్రీ చలపతిగారు అన్నారు.

ఆహార క్లిష్టస్థితి, నెహ్రూ ఆశాభావం

[1వ పేజీ తరువాయి]

వుండటం, ధరలు క్రమేపీ తగుతూ రావటం వీటితో మళ్లా ధైర్యానికి కొంత ఆస్కారం ఏర్పడింది. ఈ సంవత్సరం మొదట్లో రాష్ట్రప్రభుత్వాల వద్ద అయితేనేమి, కేంద్రప్రభుత్వం దగ్గర అయితేనేం మొత్తం 18 వేల లక్షల టన్నులు మాత్రమే ధాన్యం నిలవవుంది. అంటేది ఇప్పుడు ఈ నిలవ 36 లక్షల టన్నులకు పెరిగింది. ఇందుకుతోడు దేశంలో ఈ సంవత్సరం గోధుమకూడా బాగా అయింది. ధాన్యసేకరణ కూడా క్రిందటి సంవత్సరం కంటే బాగానే జరిగింది. ఇది ఇలా వుండగా విదేశాల నుంచి ధాన్యపు సప్లయిలు గూడా అనుకున్న ప్రకారం అందుతూనే వున్నాయి. అయితే బియ్యపునిల్వలు మాత్రం పరిపూర్ణంగా లేవు. పైనుంచి బియ్యాన్ని కూడా ఇతోధికంగా దిగుమతి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే వుంది.

భారత ప్రభుత్వం ఆహారధాన్యాల విషయంలో లగించాలని నిర్ణయించటం ఒకవిధంగా వంచినదే అయింది. దీనివల్ల, ప్రజలకు కొంత కష్టం కలిగినమాట నిజమే అయినా అందువల్ల వచ్చిన ఒక మేలు ఏమిటంటే విదేశాలనుంచి మనం పరిగా ఎంత ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలో ఖచ్చితంగా తెల్సుకోవడానికి వీలైంది. ఈ సంవత్సరానికి మొత్తం 70 లక్షల టన్నులైనా ఆహారధాన్యాలు దిగుమతి చేయించవలసి వుంటుందని కేంద్రప్రభుత్వానికి సూచించాయి. నిజానికి ఇంత ధాన్యం ప్రపంచం అంతా గాలించినా మనకు దొరకదు. ఈ సబ్సిడీదు ఆలోచనతో అంచనాలను పూర్తి పరిశీలించటం జరిగింది. అంచనాలనుతిరిమి కట్టగా అవి చివరికి 40 లక్షల టన్నులకు తేలాయి. ఏది ఎలా వున్నా, మనవద్ద ప్రస్తుతంవున్న నిల్వలతోనే కొంతకాలం జరుగుబాటు అవుతుంది. మున్ముందు ఎట్టి ప్రమాదం ఎంధిలించినా, దానిని అతిక్రమించగలమనే నాదిశ్వాసం. కేంద్రప్రభుత్వం దేశంఅంతటా గోధుమల ధరలను జొన్నల ధరలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకుంటోంది. కాబట్టి వాటన్నిటినిబట్టి చూస్తే, నిస్సృహ చెందవలసిన అవసరం ఏమాత్రంలేదు. కాకపోతే, ప్రజా విద్రోహుల చర్యలు అరికట్టడానికి ఈతిబాధలను తట్టుకోవడానికే ప్రభుత్వం అప్రమత్తతో వ్యవహరిస్తు వుండాలి. ప్రభుత్వం ఈవిషయంలో తన శ్రద్ధా ఎక్కువలను అణుమాత్రం సడలనివ్వదని హామీ ఇస్తున్నాను.

అవసరమైనంతవరకు కంట్రోల్సు వుండాలన్నదే మొదట్నుంచీ ప్రభుత్వంయొక్క విధానం. ఎవరెంతే విమర్శించినప్పటికీ ప్రభుత్వం ఈ విధానాన్ని సడలించలేదు. ధరలు విపరీతంగా పెరిగిపోవటం, ప్రజలు దుర్భరయాతనలకు గురికావటం ఈ అనుభవం పురస్కరించుకొని కంట్రోల్సు ఇంతకాలమూ పట్టుదలతో అంటిపెట్టుకుంటూ వచ్చింది. స్థానికపరిస్థితులనుబట్టి ఈ విధానాన్ని కొంతగా సడలించినప్పటికీ స్థూలంగా మేము పెట్టుకున్న విధానంలోమటుకు మార్పేమీ కలిగేదీ రాబోదని, స్పష్టపరచగోరుతున్నాను. మద్రాసు రాష్ట్రంలో కంట్రోల్సుతో లగించబడినాయంటే, అందుకు అక్కడ పరిస్థితులు చాలా అనుకూలంగా వున్నాయి. మద్రాసు రాష్ట్రం 6 మండలాలుగా విభాగించబడింది. ఈ ఆరింటిలో ఒక్క మలబార్ నీలగిరులు తప్ప తక్కిన మండలాలన్నీ స్వయంపోషకాలు. ఏ మండలాని కా మండలంలో ధాన్యం స్వేచ్ఛగా రవాణా చేసుకోవచ్చు; ఒక మండలంలోంచి ఇంకోమండలంలోకి మాత్రం ధాన్యం రవాణా చేయగూడదు. మలబార్ నీలగిరులకు ధాన్యం సప్లయిచ్చి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబోతున్నాము. ధరలు మితిమీరి పెరగకుండా అన్నిమండలాల్లోను తగినధాన్యపు దుకాణాలు ఏర్పాటుచేయబడతాయి.

మద్రాసులో మేము విత్తే చర్య తీసుకున్నామంటే అందుకు కారణాలు లేకపోలేదు. ఏడాదికి పైగా సరిపోయేటంత ధాన్యం రాష్ట్రంలో నిలవవుండటం ఒకటి. ఫ్రీమార్కెటు ధరలు కూడా తక్కువగా వుండటం ఒకటి. ఇందుకు కారణాలు ప్రభుత్వంవద్ద బియ్యమేకాక గోధుమలు, జొన్నలు మొదలైన ఇతర ధాన్యంకూడా తగినంత నిలవవుంది. కాబట్టి, కంట్రోల్సును సడలించటంవల్ల కలుగగల ప్రమాదం ఇక్కడ అత్యల్పం. ఒక వేళ పరిస్థితులు తప్పు వచ్చినప్పటికీ వాటిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం సర్వసంసిద్ధమైనే వుంటుంది. కాని అలాంటి ప్రమాదమేమీ రాదనీ మద్రాసులో మేము అవలంబించగల పద్ధతి ఫలప్రదం అయి తీరుతుందనీ విశ్వసిస్తున్నాము.

తక్కిన రాష్ట్రాల విషయం నేను ఇప్పుడు ఏమీ చెప్పదలచుకోలేదు. కారణం, వాటి ఆహార పరిస్థితి మీగూర్చిన వివరాల సేకరణ యింకా పూర్తికాలేదు. కాని ఇదొకటి అంతటా కంట్రోల్సును ధాన్య సేకరణను రద్దుచేస్తామనే అభిప్రాయంలో మాత్రం మీరు పడవద్దని హెచ్చరించ గోరుతున్నాను. పరిస్థితులు అనుకూలంగా వున్నచోట వీలైనంతవరకు నిర్బంధాలను సడలించి, ఉత్పత్తి దార్లకు ప్రోత్సాహం ఇవ్వాలనే మా అభిప్రాయం. కాని కంట్రోల్సు ఒక సీకరణమంటి పనిచేసిన జరగకుండా చూడాలి.

'రాయలసీమకు ప్రత్యేకరాష్ట్రం తగదు'

ముఖ్యమంత్రి రాజాజీ అభిప్రాయం

కడప జూన్ 14 మదరాసు రాజధానిగా రాయలసీమజిల్లాలను ప్రత్యేక రాష్ట్రం చేయాలని కడపజిల్లాబోర్డు వారు చేసిన సూచనకు, ముఖ్యమంత్రి రాజగోపాలచారిగారు యిచ్చిన బహిరంగసభ ఉపన్యాసంలో సమాధానమిస్తు, "రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా నిర్మిస్తే ప్రస్తుతి ఆర్థిక స్థితిగతులనుబట్టి, అది బ్రతికడం అసంధిగ్ధం" అని చెప్పారు. "రాయలసీమను ప్రత్యేకరాష్ట్రంచేస్తే మీకు ఎవరు సహాయం చేస్తారు? మాజిల్లాలను ప్రత్యేకరాష్ట్రం చేయండని తెలివిగానే అడిగారు. కాని మీఆదాయం మొత్తం రాయలసీమ పెదరాష్ట్రంలో అంతర్భాగంగా ఉంటేనే మంచిది. అలా అయితే ఒక ప్రాంతపు ఆదాయాన్నీ, మరో ప్రాంతపు అవసరాలకు ఖర్చు పెట్టడానికి వీలుంటుంది. రాయలసీమ ఎల్లప్పుడు దారిద్ర్యసీమగా ఉండాలని నా అభిలాషగాదు. కాబట్టి, ముందు మనకలు బాగా ఆలోచించకుండా యిలా అందోళన నివాదాలు చేయడం మేలుగాదు. ఇలాగే ప్రతిజిల్లా ప్రత్యేక రాష్ట్రం కావాలని అనవచ్చు. యిలా మనలో మనం భేదాలు పెంచుకొంటే ప్రభుత్వ వ్యవహారాలెల్లా నిర్వహించగలం' అని రాజాజీ ఎలహాయిచ్చారు.

ఓటర్ల జాబితాలో కృష్ణమీనన్ పేరు

నమోదు చేయించడానికి తమిళనాడు కాంగ్రెసు కృషి

మదరాసు జూన్ 14 లండన్‌లో భారత హైకమిషనర్ పదవి నుండి విరమించనున్న శ్రీ వి కే కృష్ణమీనన్ పేరును మదరాసురాష్ట్రం ఓటర్ల జాబితాలో చేర్పించుటకు కృషి జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రేరణ మేరకు 50 లక్షల కట్టెట ఓటరుగ చేరటకు అవసరమగు ఫారమును భక్తిచేసి పంపేనిమిత్తం తమిళనాడు కాంగ్రెసు సంఘం శ్రీమీనన్‌కు పంపింది.

దీనినిబట్టి మీనన్ ఇండియాకు తిరిగి రాగానే ఓటరుగ వుండేటట్లు చేయదగినపనికి వారి సేవలను వినియోగించుకో వచ్చని ఇక్కడ కొందరు భావిస్తున్నారు.

టోకియో, జూన్ 13: బ్రిటిష్ రక్షణమంత్రి ఫీల్డ్ మార్షల్ అలగ్జాండర్ అమెరికన్ అష్టమ సైన్యాధిపతి జనరల్ జేమ్స్ వాన్‌ఫ్లీట్ లాల్గంగంటల పాటు రహస్యంగా సమాలోచనలు జరిపారు.

కోటటం భ్రమ అని పండిట్ నెహ్రూ స్పష్టం చేశారు

ఇన్ని ఏళ్ళుగా మనలను బాధిస్తున్న తీ ఆహార సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వాలు, రైతులు, వ్యాపారస్థులు గాఢకం దార్లను పరస్పర సహకారంతో తీవ్రంగా కృషి చేయాలని అర్థిస్తున్నాను. ఆహారోత్పత్తిని అధికం చేయడానికి, నీటి పారుదల సౌకర్యాలు కల్పించటం, కాంద్ర వ్యవసాయం ఇత్యాది మార్గాలు ఎన్నో వున్నాయి. ఈ అన్ని మార్గాలల్లోకి కాంద్ర వ్యవసాయమే ముఖ్యమైంది. దేశం మొత్తంమీద ప్రతిరైతూ ఒక్కగింజ ధాన్యం అదనంగా పండించ గల్గితే వెరసిమీద అది చాలా ఎక్కువే అవుతుంది. పరిమిత విత్తనాలు ఎరువులు దొరక్క పోవటంవల్ల రైతు తగినంతగా ధాన్యం పండించలేక పోతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఈ అవసరాలన్నీ తీర్చడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నించ గలరు. రెండేళ్లనుంచీ కేంద్ర ప్రభుత్వం దేశం అంతటా పంటల పోటీలు జరుపుతోంది. ఈ పోటీలవల్ల రైతుకు ప్రోత్సాహము ఎక్కువపంట పండించాలనే పట్టుదలా ఏర్పడింది. ఈ పోటీలలో ప్రతి గ్రామమూ ప్రతిరైతూ పాల్గొనేట్టు చూడాలి.

నిరుటిపంటల పోటీలలో మద్రాసు రాష్ట్రంలో ఒక రైతు ఎకరానికి 146 మణుగుల ధాన్యం పండించాడు. పశ్చిమ బెంగాలలో ఒకరైతు 78 మణుగులు పండించాడు. ఉత్తర ప్రదేశ్‌లో ఒకరైతు ఎకరానికి 59 మణుగుల జొన్నపంట పండించాడు. దేశం మొత్తంమీద ఎక్కువపంట పండించిన రైతుకు 7000ఖరీదు చేసే ట్రాక్టరు కృషి పండిత్ అనే బిరుదమూ ఇవ్వబడుతుంది. పైనచెప్పిన లెక్కలనుబట్టి మనం తలచుకుంటే దేశాన్ని అనతికాలంలోనే స్వయంపోషకం చేయగలమని స్పష్టం అవుతోంది. కాబట్టి మీరంతా కృతనిశ్చయులై ఆత్మవిశ్వాసంతో ఈ కార్యక్రమానికి పూనుకోగలరని విశ్వసిస్తున్నాను.

నేను తిరిగి ప్రధాన మంత్రిని అయినందుకు దేశం నలుమూలలనుండి నాకు పరిచితులు అపరిచితులు అయినవారు అనేకమంది అభినందన సందేశాలు పంపారు. వీరందరికీ నా కృతజ్ఞతలు తెలిపేందుకో గోరుతున్నాను. మీ ఈ అపేక్షయైన అనురాగానికి పాత్రుడనికి నేను నిజంగా అర్హుని కావాలనీ మన సంయుక్త కృషి ద్వారా మన మాతృభూమి వృద్ధిలోకివచ్చి విశ్వర్య సౌభాగ్యాలతో తులతూగగలదనీ, ప్రార్థిస్తున్నాను.

కొత్త పన్నులు. రాజాజీ సూచన

(1-వ పేజీ తరువాయి)

పాలు పితకడానికి ప్రయత్నిస్తే లాభపేమిటి?

భయపడకండి. నేను జాగ్రత్తగా ప్రజల తాళాలు ముట్టే జోలికి నేనింతగా ఎందుచెబుతున్నానంటే యిది తమ పీడితమైన జిల్లా గాబట్టి డబ్బు ఖర్చు చేయడం ఎంత అవసరమో మీకు తెలుసును గనుక మన రాష్ట్రంలో కొన్ని జిల్లా లున్నాయి. ఆ జిల్లాలనుండి డబ్బు సంపాదించే అవకాశం ఉన్నది. ఆ డబ్బును మరికొన్ని జిల్లాలపై ఖర్చు చేయాల్సి ఉన్నది. మనం ఒకరికొకరు సహాయపడకపోతే మేము ప్రభుత్వాన్ని నిర్వహించలేము.

మద్యనిషేధం

రాష్ట్రప్రభుత్వ ఆదాయాన్ని అభివృద్ధి చేయడానికి మద్యనిషేధం రద్దు చేసి వేయాలని కమ్యూనిస్టుల సూచనలో తాను ఏకీభవించలేనని అంటూ, 'ఆహారధాన్యంపై కంట్రోలు తొలగిస్తే మద్యనిషేధాన్ని రద్దు చేస్తాను అని నేను ప్రజలకు చెప్పగలను. కాని మద్యనిషేధం ఎత్తివేసినటంతిపాపానికి నేను ఒడిగట్టజాలను అని రాజాజీ చెప్పారు.

"మద్యనిషేధం ఎత్తివేయడమంటే ప్రభుత్వమే కల్లుసారా విక్రయించడమన్నమాట. రాయలసీమలోతొమనిహారణ పనులు ప్రారంభించబడినవిగదా వాటితోపాటు కల్లుదుకాణాలుగూడా తెరిస్తే చీదసాదా సంపాదించుకొన్న కూలి డబ్బులు కల్లు క్రాగడానికి ఉపయోగిస్తారు. తొమనివారణ పనులకు పెట్టిన డబ్బంతా, మద్యనిషేధం రద్దు చేయడంద్వారా ప్రభుత్వంరాబట్టుకోవచ్చునని నీ సూచనను గూడా నేనంగీకరించలేను. కల్లుడబ్బు కొడితేతోయించి, ఎడం చేతితో తిరిగి లాక్కోవటంవల్ల లాభపేమిటి? చీదప్రజలు వారినసొమే పోతారు. చీద బిక్కీ కాయకష్టంచేసి సంపాదించుకొన్నడబ్బును గుంజి వేయడానికి కల్లు, సారాపానులు బాగా ఉపయోగపడాలి. ఈ డబ్బంతా ప్రభుత్వ ఖజానాలో చేరుతుంది కాబట్టి యిది చాలా అన్యాయమైన పని. మనకు డబ్బుకావలసినమాట నిజమే కాని, సక్రమమైన మార్గంలో ఆ డబ్బు సంపాదించాలి."

కడప జిల్లాలో తొమనివారణ పనులు

జిల్లాలో కమ్యూనిస్టుల తొమ నివారణకృషి సంగతి ప్రస్తావించి రాజాజీ యిలా అన్నారు

"ఈ ఒక్క జిల్లాకే ప్రభుత్వం రైతులకు 28 లక్షల రూపాయలు యిచ్చిందని నేను చెప్పగలను. ప్రభుత్వం మంజూరు చేసిన 31 లక్షల రూపాయలలోనూ 28 లక్షలు, యీ విధంగా ఖర్చుచేయబడినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. జిల్లాలో అయితొమ నివారణపనులకు 50 లక్షల రూపాయలు ఖర్చుచేయబడినవి. 60 లక్షల రూపాయలు అధికారోత్పత్తి నిమిత్తం కేటాయించబడినది. మొత్తంమీద యీ జిల్లాలోతొమనివారణపనుల నిమిత్తం చేయబడిన అంచనా 62 లక్షలకు పెరగవచ్చు. నా కిప్పుడు కమ్యూనిస్టుబడిన యీ విజ్ఞాపన లన్నింటినిబట్టి బట్టబయలైనా తొమనివారణ పనులు అపబడ్డాయి. మీరు అడుగుతున్నట్లుగా నా కు అర్థమౌతోంది. ప్రభుత్వానికి తన బాధ్యతలేవో తెలుసు. విద్యుత్తధర్మాలను నిర్వహించడంలో పుష్కలముండదని హామీయివ్వగలను.

ప్రభుత్వానికి లభించే ఆదాయమూ నా పన్నులద్వారానే అలాలభించే ఆదాయానికి కడ పరిమితి ఉన్నదన్న సంగతి మీరు గ్రహిస్తే, యింతవరకు ప్రభుత్వం నిర్వహించగలిగిన పనిని చూచి హర్షిస్తారు.

జిల్లాబోర్డు మున్సిపాలిటీల సన్మాన పత్రాలు

కడప జిల్లాబోర్డు కడప మున్సిపాలిటీ జిల్లాకాంగ్రెసు సంఘము జిల్లా హరిజనసేవా సంఘముల తరపున ముఖ్యమంత్రికి సన్మానపత్రములు సమర్పింపబడినవి.

వచ్చే అక్టోబరు వరకైనా గ్రామస్థులకు పనికల్పిస్తుండాలని, తొమనివారణ పనులకు, ఋణాలకు, తదితర సహాయ కార్యక్రమాలకు అధమం 3 కోట్ల రూపాయలయినా మా జిల్లాకు కేటాయించాలని 'జిల్లా కాంగ్రెసుకమిటీ సన్మానపత్రంలో ముఖ్యమంత్రిని అర్థించారు.

కడప పట్టణ నీటిసరఫరా, అభివృద్ధి చేయించి మునిసిపల్ హైస్కూలుకోసం వసతిసౌకర్యం ఎక్కువ చేయాలని యిందునిమిత్తం వచ్చే బడ్జెటులో 50 వేల రూపాయలు కేటాయించాలని, మున్సిపాలిటీని సెకండ్ గ్రేడు మున్సిపాలిటీగా చేయాలని మున్సిపల్ సన్మానపత్రంలో కోరబడింది.

రైతులకు ఋణాలు ఉదారంగా యిప్పించాలని జిల్లాబోర్డు సన్మానపత్రంలో కోరబడింది. మున్సిపాలిటీ, జిల్లా బోర్డుల సన్మానపత్రాలలో, సానికసంస్థల అధికారాలు పెంపొందించాలని గూడా అర్థించారు.

జిల్లాబోర్డు అధ్యక్షుడు టి పుల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కే పుట్టయ్యశెట్టి, జిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు కే కోటిరెడ్డి, పి వెంకటసుబ్బయ్యగారలు యీ సన్మానపత్రాలు చదివారు.

ఈ సన్మానపత్రాలన్నింటికీ రాజాజీ సమాధానం చెబుతూ యిన్ని కోరికలు కోరుతారని తెలిసి ఉన్నట్లయితే, ఈ ముఖ్య మంత్రిత్వాన్ని స్వీకరించి ఉండేవాణ్ణి కాదు. చాలామంది నేనీ పదవిలో ఉన్నందుకు సంతోషిస్తున్నారు. కాని నా మటుకు నేను చాలా భయపడి పోతున్నాను. మీ సమాన్న పత్రాలలోని మొదటి పేరా చివరి పేరా కాకుండా గానచ్చినవి మొదటిపేరాలో మీరు నాకు హామీ ఇస్తున్నామని అన్నారు. అందుకు నేను కృతజ్ఞుణ్ణి. చివరి పేరాలో ప్రభుత్వానికి హృదయపూర్వకమైన సహకారం యిస్తామని వాగ్దానం చేశారు. మీ వాగ్దానాన్ని నేనర్థిస్తున్నాను. ఈ రెండు పేరాల మధ్యమీద కోరికలు చాలా ఉన్నవి. నాకు విషయం సాంగంగా అలోచిస్తూ మనిమాత్రమే చెప్పగలను. జిల్లా బోర్డుల అధికారాలు ఎక్కువ చేయాలన్న అభ్యర్థనకు సమాధానంగా రాజాజీ యిలా అన్నారు:

"ఈ అభ్యర్థన నాకు నచ్చింది. ప్రభుత్వగ్రాంటుల్లో నిమిత్తం లేకుండా జిల్లాబోర్డులు తమ పనులు తామే నిర్వహించుకోగలిగితే, సంపూర్ణ స్వపరిపాలనాధికారం యివ్వడానికి అభ్యంతరమేమీ ఉండదు. అయితే ఆ అధికారాన్ని వివేకవంతంగ జాగ్రత్తగా వాడికివ్వాలి. ప్రజలు గూడా జిల్లా బోర్డులను బలపరచాలి. జిల్లా బోర్డులంటే పార్టీకక్షలు లేకుండా ఉండకూడదు. జిల్లాబోర్డులు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తే ప్రభుత్వసహాయం విషయంలో ఎవరికీ ఏలాంటి సందేహాలు అవసరం లేదు.

కాంగ్రెసును బలపర్చండి

ప్రభుత్వాన్ని సక్రమంగా నిర్వహించ గలిగేందుకు ప్రజలంతా కాంగ్రెసును బలపర్చాలని రాజాజీ విజ్ఞప్తి చేశారు. "కాంగ్రెసులో లోపాలు లేవని అనడంలేదు. కాని కాంగ్రెసు కన్న మంచిసంస్థ మరొకటి లేదనిమాత్రం చెప్పగలను. స్వాతంత్ర్యం కోసం చాలా కష్టపైన పోరాటం సాగించాము. ఇప్పుడంతకన్నా కష్టమైన పోరాటాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అందుకు శత్రువులతో పోల్చి చూస్తే కాయకష్టంతో పోరాటం చాలా తేలికనిపిస్తుంది. అంత శత్రువును నిర్మించడమే చాలా కష్టమైనపని. ప్రభుత్వం సాగనీయకుండా ప్రయత్నించే ప్రముఖులు మధలో ఉన్నారు. వాళ్లు చిత్తశుద్ధిని కొదవడంలేదు. వాళ్లు చెప్పేదాంట్లోకాళ్లకు సమ్మతి ఉన్నది. వాళ్లు చెప్పేదాంట్లో వ్యాయంగాని మంచిగాని లేదు. దేశానికి చాలా ప్రమాదకరమైనట్టిది గూడా. కోరికలన్నింటిని జాబితాగా తయారుచేసి వాటిని తీర్చమని ప్రభుత్వాన్ని అడగడం చాలా తేలిక. యిలా కోరికల జాబితాలను తయారుచేసే యువకుల్ని నేను హర్షించలేదు. కాబట్టి యిలాంటి కోరికల జాబితాలను తయారు చేయడంగాదు దేశాన్ని పరిపాలించే పద్ధతి తెలుసుకోవడం కాబట్టి ప్రభుత్వ ఆదాయం పరిమితి గమనించాలని కమ్యూనిస్టులకు సూచిస్తా."

ఉద్యోగ వార్తలు

మదరాసు, జూన్ 14 శ్రీ జి వెంకటేశ్వరరావుగారు పశ్చిమ గోదావరి కమర్షియల్ టాక్సు ఆఫీసరుగా శ్రీ కె సి మూర్తిగారి స్థానానికి నియమింపబడ్డారు.

శ్రీ కె సి మూర్తిగారు పశ్చిమ గోదావరి నండి నెల్లూరి కమర్షియల్ టాక్సు ఆఫీసరుగా మార్చబడ్డారు.

'పబ్లిక్ వర్క్స్ శాఖ నాకు రెండో శత్రువు'

రాజాజీ చలోక్తి

కడప జూన్ 14 మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు కడప కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ, భవనాల నిర్మాణంపై ప్రభుత్వం ఖర్చుతగ్గించడం చాలా అవసరమని అన్నారు.

"న

W G B COLLEGE,
BHIMAVARAM

Reopens on Monday the 16th June Offers instruction for I \ Sc B A B Sc & B Com with the following optional subjects

I A Sc Part III subjects Mathematics Physics & Chemistry 2 Botany Physics & Chemistry 3 Zoology Physics & Chemistry 4 Biology Physics & Chemistry 5 Botany Zoology & Chemistry 6 Mathematics Accountancy & Economics & Banking 7 Indian History, British History & Logic 8 Indian History Logic and Advanced Telugu 9 Economic Geography Economic History Economics, Banking Accountancy and General Commercial Knowledge 10 Indian History British History & Economics & Banking *11 Civics Indian Administration Indian History & Advanced Telugu *12 Indian History Logic and Psychology *13. Indian History Economics & Banking and Psychology

*N B Combinations 10 to 13 will be opened subject to the grant of affilation by the University

B A Part III* Group i Mathematics Main Group iv History & Economics History Main Group v History & Economics Economics Main Group vi Advanced Telugu with South Indian History or Sanskrit as subsidiary B Sc Part II Mathematics Physics & Chemistry with any one as Main and the other two subsidiaries

B Com Special Subjects: Advanced Accounts and Auditing or Currency & Exchange

Application and prospectus can be had on payment of As 4/ in postage stamps or by M O.

Selections for admission into Junior Classes will be made from 16th June by personal interviews

E Lakshminadharao
Principal

దక్షిణ రైల్వే

మైసూరువద్ద క్లెయిముల ఆఫీసు మూసివేత

పాత మైసూరు స్టేట్ రైల్వే భాగమున వున్న ఏ స్టేషనుకు గాని చేరవలసిన సరుకులు, పార్సెలులు లగేజి పోవుట, నష్టపోవుట, జాలిబరీ కాకపోవుటను గురించిన క్లెయిము లన్నియును 1952 జూన్ 16 తేదీ నుంచి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే మద్రాసుకు పంపవలెను ఇదే తేదీనుంచి మైసూరులోని క్లెయిమ్సు ఆఫీసు మూసివేయబడును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ఈ సొగసైన "ప్రైడ్ సైకిల్"-కు మీ ఆర్డర్లు పంపండి ఇది ఉత్తమమైనది కొత్తది దరలు రు 25/ లు మండి రు 15 లకు తగ్గింపబడినవి రైలుధార్లు సుమారు 1/6/ వెంటనే ఆర్డరిచ్చి మీ దగ్గరి రైల్వేస్టేషనువ్రాయండి

Midland Trading Co. Ltd.,
P Box 16605, Calcutta 4

'ప్రజలకష్టాలు తొలగించడమే మా లక్ష్యం'

గ్రామోద్ధరణ శాఖామంత్రి ప్రసంగం ప్రజా సహకారానికై విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

విజయవాడ జూన్ 12 "సామాన్య ప్రజానీకానికి నష్టం, కష్టం కలుగకుండా చేయటానికే అన్నివిధాలా మా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది ప్రజల కష్టాలను తొలగించటానికి ప్రభుత్వానికకు మీఅందరి సహాయ సహకారాలు అవసరం"అని మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ శాఖామంత్రి శ్రీ ఎస్ బి పట్టాభి రామారావు గారు కృష్ణాజిల్లా కో - ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ ఆవరణలో ప్రసంగిస్తూ అన్నారు

ప్రజల అదృష్టంవల్ల రాజాజీమంత్రివరం ఏర్పడిన సమయంలో విరుచుకుంగా ఉన్న నీటిఎద్దడి, తలవని తలంపుగా అధిక వర్షాలవల్ల ఆకస్మికంగా మాయమయిందనీ పేర్కొన్నారు

దండలతోనూ టి పే స్టీలతోనూ సన్మాన పత్రాలతోనూ తృప్తిపడే వారు ఒక్కరుకూడా మా పదిహేను మంది మంత్రులలో లేరనీ ప్రజా నీకపు కడగండ్లను తగ్గించటానికి మాకు అన్నివిధాలా ప్రజా సహకారం ఇవ్వాలనీ కోరుతున్నామనీ ప్రజాభిమానాన్ని పొందగలగటమే మా లక్ష్యమనీ స్పష్టపరిచారు

ఆహార ధాన్యాలపై కంట్రోళ్లను రద్దు పరచటం రాజగోపాలా చారి గారు ధైర్యంతో చేశారనీ, అయితే దానివల్ల సత్ఫలితాలే రాగలవని చెప్పటానికి సూచనలు కనపడుతున్నవనీ, కంట్రోళ్లరగుతో ఎంతో కోలంకాయుయుతే నలు పడుతున్న వారి కష్టాలు తీరినవని భావిస్తున్నామనీ శ్రీ పట్టాభిరామారావు గారు అన్నారు

ప్రభుత్వంచేసే నిర్ణయాలను, చట్టాలను మీలో బుద్ధిశీలురు పరిశీలించి, ప్రజానీకానికి మేలు చేకూరగల సూచనలు, సలహాలు చేస్తూ మా కార్యక్రమానికి సహాయ పడమనీ ఆ విధంగా మన ప్రజానీకపు కష్టాలను తొలగించుకోటానికి ప్రయత్నించాలనీ విజ్ఞప్తి చేశారు

విజయవాడ కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంటు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య గారు ప్రసంగిస్తూ డాంబికంతో సభలు, సమావేశాలు అవసరంలేదన్న మంత్రిగారి సూచనకు హర్షిస్తున్నామనీ, అయితే ప్రజలకు, మంత్రులకు సామరస్యాన్ని చేకూర్చటానికీ, ఒకరినొకరు అకళింపు చేసుకోటానికీ ఇటువంటి సమావేశాలు అవసరమన్నారు

కృష్ణాజిల్లా కో - ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు అధ్యక్షులు శ్రీ అన్నెకాజమన్నారు వెంకట కృష్ణారావు, సెక్రటరీ శ్రీ వి సత్యనారాయణ చౌదరి, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పేట పాపయ్యగారు కార్యదర్శి శ్రీ యలమర్తి బోళేశ్వరరావుగారు, శ్రీ పాటిబండ్ల సుందరరావుగారు, మొదలగువారు మంత్రిగారికి స్వాగతము చెప్పారు

శ్రీ రాజయ్య చౌదరిగారు మంత్రిగారికి ఒక వినతి చేస్తూ రిపాయనిక ఎరువులకు సబ్సిడీలు వెంటనే యివ్వవలయునని కోరారు

దీనిని గూర్చి ఆలోచించ గలమని మంత్రిగారు అన్నారు

శ్రీ యి బి వి రాఘవయ్యగారు వందనములతో సభ ముగిసింది

పట్టాభి రామారావు గారు నూజివీడులోని ఫిర్కా డెవలప్‌మెంటు కేంద్రాలను సందర్శించారు రాష్ట్ర పంచాయితీ మంత్రి కృష్ణాజిల్లా శాఖవారు తిరువూరు హాస్పటల్‌లో కట్టించిన ప్రసూతి వైద్య చికిత్స వార్డుకు ప్రారంభోత్సవం జరిపారు

మద్రాసు నగరానికి నీటి సరఫరా

శాశ్వత జలాధారాలను అన్వేషించాలని కమిషనర్ ప్రతిపాదన

మద్రాసు, జూన్ 14 ఎట్టిపరిస్థితులలోనైనా మద్రాసునగరానికి రోజుకు అయిదుకోట్ల గాలన్ల నీరు సరఫరాచేయడానికి గాను శాశ్వతమైనవనరులు అన్వేషించేనిమిత్తం 20 000 రూపాయలు మంజూరు చేయమని కోరుతూ కార్పొరేషన్ కమిషనరు శ్రీ సి నరసింహం గారు కార్పొరేషన్ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించారు మద్రాసు నగరానికి సమీపంగా అట్టివనరులు అన్వేషించడానికై ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్‌కు గ్రాంటు చేయాలనీ, అందుకు గాను చీఫ్ ఇంజనీరు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, తదితరసిబ్బందిని నియమించి ప్రత్యేకంగా ఒకశాఖ యేర్పాటు చేయాలనీ కమిషనరు ప్రతిపాదించారు

కమిషనరు చదువించిన నివేదికలో ఇంకా ఇలా ఉన్నది —

"మద్రాసు నగరానికి ఎట్టి పరిస్థితులలోనైనా రోజుకు రు కోట్ల గాలన్ల నీరు సరఫరాచేసే వనరులు ఏర్పరచవలసిఉన్నది కొరత లేరు నుంచి రోజుకు ఒకకోటి గాలన్లనీరు పంప్ చేసి దానిని ట్రంక్ రోడ్ వెంబడి పైపులద్వారా పోళేవరం చెరువుకు తీసుకునివచ్చే అవకాశాలను వాటర్ వర్క్స్ ఇంజనీరు నీటిసరఫరాశాఖ ఎగిక్యూటివ్ ఇంజనీరు పరిశీలించాలి మద్రాసుకు సమీపంగా ఉన్న ప్రదేశాలనుంచి ఈ విధంగా నీరు సరఫరా చేసే ఇతర అవకాశాలను వారు పరిశీలించాలి"

లోగడ నీటికొరత విషమించినప్పుడు అత్యవసరంగా నీటి సరఫరా సాగించడానికి జరిపిన ఏర్పాట్లవిషయమై కమిషనరు ఇలా నివేదించారు - "ప్రస్తుతం రెడ్ హిల్సు చెరువులో ఉన్న నీరు నగరానికి రోజుకు 170 లక్షల గాలన్ల చొప్పున 1958 జనవరి నెల ఆఖరివరకు సరిపోతుంది అందులోగడచేసిన ఎమర్జెన్సీ ఏర్పాట్లలో కొన్నిటిని నిలిపఉంచాలి మద్రాసుకు 16 మైళ్ళ దూరంలో కొరత లేరు నదీ గర్భంలో త్రవ్విన నూతులనుంచి రోజుకుకనీసం 20 లక్షల గాలన్ల నీరు లభించవచ్చునని గోచరిస్తున్నది ఆ ఆక్కడినుంచి పోళేవరం చెరువు వరకు వేసిన పైపులద్వారా ఆ నీటిని మరొక నెలరోజులవరకు పంప్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి

"జలదారి వెంబడి నే నూతులనుంచి అవసరమైతే నీరు సరఫరా చేయడానికి మరింత ఎత్తయిన ప్రదేశాలలో పంపింగ్ సెట్సు నెలకొల్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి మెరీనాలో త్రవ్విన ఆరు నూతులనుంచి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లోనికి నీరు పంప్ చేయడానికి కొలది రోజులలోనే ఏర్పాట్లు జరుగుతవి ఈ నీరు తిరువళిక్కేణి ప్రాంతానికి సరఫరా చేయబడుతుంది అడయార్‌కు సమీపంగా ఊరూరు గ్రామంలో రెండు నూతులలో నెలకొల్పిన పంపింగ్ సెట్సుతో గాంధీనగర్‌కు పరిపర ప్రదేశాలకు నీరు సరఫరా చేయబడుతుంది తండియార్పేటలో ఉన్న మూడునూతుల నుంచి ప్రస్తుతం రోజుకు దాదాపు 1,50 000 గాలన్ల నీరు లభిస్తున్నది ఈ నీరు క్లోరినేట్ చేసి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లోనికి పంప్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి ఆ ప్రాంతంలో కూడా తగినంత నీటి సరఫరా లేదు అదేవిధంగా నుంగంబాక్కం ప్రాంతానికి నీరు సరఫరాచేయడానికి అక్కడవున్న రెండు నూతులనుంచి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లోనికి నీరుపంప్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి ఆ నూతులనుంచి రోజుకు 25,000 గాలన్ల నీరు లభ్యం కావచ్చు కార్పొరేషన్ స్కూల్ కాంపౌండులో 43 నూతులు త్రవ్వి వాటినికూడా ఉపయోగించడానికి ప్రతిపాదనజరిగినది

రెడ్‌హిల్సు నీటిమట్టం

ఈ రోజుకూడా రెడ్‌హిల్సు చెరువులో నీటిమట్టం 38 48 అడుగులు ఉన్నది దిగువ సప్లయి కాలువనుంచి రెడ్ హిల్సు చెరువుకు 1 68 అడుగుల నీరు వస్తున్నది

నగరంలో ప్రమాదాలు

మద్రాసు, జూన్ 13 ఈ నెల 10 వ తేదీరాత్రి నార్త్‌బీచ్ రోడ్‌లో నడుస్తూ ఉండగా టాక్సీ గుద్దుకొని గాయపడిన డి డబ్లియు డ్యురాంట్ గతరాత్రి స్టాన్లీ ఆస్పత్రిలో మరణించారు

బాలుసాహెబ్ (60) అనే వృద్ధుడు మే 21 వ తేదీ రాత్రి కుంభవృష్టి కురుస్తూ వున్న సమయంలో సైకిల్ త్రోసుకుపోతూ ఉండగా మోటార్ బండి గుద్దుకుని గాయపడ్డాడు ఆయనను జనరల్ ఆస్పత్రిలో చేర్చారు ఆయన ఈరోజున మృతిచెందారు

నగరంలో దొంగతనాలు

ఇరువురి అరెస్టు

మద్రాసు, జూన్ 14: నగరంలో వివిధ ప్రదేశాలలో వరుసగా కొన్ని దొంగతనాలు చేసిన నేరంపై శంపిళ్ళే (38) రసూల్ ఖాన్ (38) లను పోలీసు వారు అరెస్టుచేశారు వారివద్ద అనగోగా తినాలకు సరబంగించిన 5,000 ఫరాయాల విలువకలిగిన సరకులు దొరికినవట వాటికో మోటార్ సైకిళ్లు, కెమెరాలు వగైరా ఉన్నవి

మదరాసు విశ్వవిద్యాలయానికి ఎలెక్షన్

మదరాసు జూన్ 12 మదరాసు అసెంబ్లీ నుండి సెనేటుకు ఎన్నుకోబడిన 7 గురి సభ్యుల్ల స్థానాలకు ఈ 14 మంది అసెంబ్లీ సభ్యులు అభ్యర్థులుగా నామినేటు అయియున్నట్లు రిజిస్ట్రారు యీ దినం ప్రకటనచేశారు ప్రకారంగా నామినేటు అయిన అభ్యర్థులు శ్రీయులు ఎస్ వల్లపాండ్యన్ వి గోపాలగౌండర్, వి కె కృష్ణలక్ష్మీనారాయణరెడ్డి డా॥ కె వి మీనాక్షి, వి ఆర్ నాగరాజన్, టి సి నారాయణ నంబియార్, పి రంగస్వామిరెడ్డియార్ పి యస్ రంగస్వామి నాయుడు, కె యస్ సుబ్రహ్మణ్యగౌండర్, ఎస్ వ్యయం ప్రకాశం పి తిమ్మారెడ్డి, బి వైకుంఠబాలిగ, ఎస్ ఎస్ విరూపాక్షయ్యగార్లు

నామినేషన్ల ఉపసంహరణకు కడపటిరోజు జూన్ 19 వ తేదీ ఎన్నికపోస్టుద్వారా జరుగవలసియున్నందున బాలెటు పత్రాలు సభ్యులకు జూన్ 25 వ తేదీని పంపబడగలవు ఓట్లు లెక్కింపు జూలై 7 వ తేదీ జరుగుతుంది

హైద్రాబాద్ అసెంబ్లీ

నిమ్నజాతుల విద్యార్థులకు విద్యార్థి వేతనాలు

హైదరాబాదు, జూన్ 10: ఈ రాష్ట్రంలోని నిమ్నజాతుల విద్యార్థులందరికి 1952-53 సంవత్సరానికి విద్యార్థి వేతనాలివ్వబడుతాయి దరఖాస్తులన్నీ ఆయా జిల్లా స్కూళ్ళ ఇన్స్పెక్టర్ కార్యాలయాలకు ఆగస్టు 31 లోగా చేరాలి కాలేజి విద్యార్థుల దరఖాస్తులన్నీ కాలేజీలద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుకు అదే తారీఖులోగా చేరవలెను సాంకేతిక వృత్తి విద్యాసంస్థల విద్యార్థుల దరఖాస్తులు కూడా పెడ్యూల్డు తరగతుల ట్రస్టు ఫండు కార్యదర్శికి ఆతారీఖుకాక చేరవలెను విద్యార్థి వేతనాల రేట్లు రూల్సు వగైరాలు గతసంవత్సరం మాదిరే ఉంటాయి నిర్ణీత దరఖాస్తు ఫారాలు జిల్లా స్కూళ్ళ ఇన్స్పెక్టరు, పెడ్యూల్డు తరగతుల ట్రస్టు ఫండు కార్యదర్శినుంచి (సెక్రటేరియట్) పొందగల్గును దరఖాస్తు ఫారాలలో ఉంచే అంశాలను అచ్చువేసే కొనీ, టైపుచేసి కొని మంచిదస్తూరీతో వ్రాసి కొని పంపనకూడా అంగీకరించబడును

నిరుద్యోగ నివారణ

కార్మికమంత్రి వల్లూరి బసవరాజు గారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా నిరుద్యోగ నివారణకు, పారిశ్రామిక వ్యవసాయక సహకార సంస్థలను ప్రభుత్వ సహాయంతో ఏర్పాటుచేసుకోవడం మంచిదని ప్రభుత్వం అభిప్రాయమన్నారు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లో పేర్లు ఇచ్చిన వారిసంఖ్య 18 495 అన్నారు

తుంగభద్ర నుంచి విద్యుచ్ఛక్తి సప్లయి

పబ్లిక్ వర్క్సు మంత్రి నవాబ్ మొహిదీ నవాజ్ జంగ్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ తుంగభద్ర జలవిద్యుత్ప్రణాళిక క్రింద 38 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవుతుందన్నారు అక్కడినుంచి రాయచూరు, యాదిగిరి గుల్బర్గా, హైదరాబాదులకు లైన్లు వేస్తారన్నారు రామగుండం థర్మల్ స్కీములవల్ల 67,500 కి వా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిఅయి, కరీంనగర్, వరంగల్ అదిలాబాదుజిల్లా గ్రామాలకు సప్లయి అవుతుందన్నారు నిజాంసాగర్ స్కీము క్రింద ఉత్పత్తిఅయే 15000 కి వా విద్యుచ్ఛక్తి హైదరాబాదుకు మాత్రం సప్లయి అవుతుందన్నారు పట్టణాలలో విద్యుచ్ఛక్తి సప్లయి స్కీములు జరిపేందుకు ప్రత్యేక వ్యక్తుల దరఖాస్తుల గురించీ, స్థానిక సంస్థలు ఈ బాధ్యతను మీద వేసుకొనవలసి గురించీ ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా అన్నారు నగరంలో కనెక్షన్లు దరఖాస్తుల జాబితా ముందు వచ్చినవలనబట్టి ఇవ్వబడుతుందనీ, ఇంకా 1806 దరఖాస్తులు నిలవవున్నాయనీ అన్నారు.

కృష్ణా నదిలో తిరిగి వరద

'ఆనకట్ట మరమ్మతు త్వరగా పూర్తిచేయాలి'

విజయవాడ జూన్ 14 కృష్ణానదికి మళ్ళీ వరదవచ్చింది మొన్న ఉదయం ఇది నీటిమట్టం 5 అడుగుల 2 అంగుళాలు పెరిగింది

"పై నెలలో వచ్చిన వరదవల్ల ఆనకట్ట దెబ్బతిన్నది యిప్పుడు వరద మరీ ఉధృతిమీదే మరమ్మతు పనులు పూర్తిగా ఆగిపోవడమే, చేసిన పనిగూడా వృథా అయిపోతుంది కాబట్టి డబ్బుఖర్చుకు వెనుదీయక ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖా మంత్రి చీఫ్ ఇంజనీరుగార్ల ఆనకట్టను నిర్మించి అతి శీఘ్రంగా మరమ్మతు పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలి ఆలస్యం జరిగితే, కృష్ణా డెల్టాలోని 14 లక్షల ఎకరముల భవిష్యము శూన్యమవుతుంది" అని కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ ఆరనైజింగ్ కార్యదర్శి పి అప్పలాచార్యులుగారు విజ్ఞప్తి చేస్తున్నారు

త్వరలోనే మద్రాసు ప్రభుత్వాధికారి వదకు రాయబారంపల్లి స్థితిగతులను వివేదించ్చడల చామనిగూడా యీయన తెలుపుతున్నారు

(యు పి ఐ)

డెల్టాకు నీటిఇబ్బంది ఉండదని ఇంజనీరు హామీ

విజయవాడ, జూన్ 14 కృష్ణానది ఆనకట్ట మరమ్మతు పని బాదాపూర్తి అయిందని, నదిలో మళ్లా వరద రావడంవల్ల కొంచెంపని దిగబడిందని సూపరింటెండింగ్ ఇంజినీర్ వేపా కృష్ణమూర్తిగారు తెలియపర్చారు

ఒకవేళ వరద యింకా ఎక్కువై మరమ్మతుపని కొనసాగడానికి వీల్లేకపోయినప్పటికీ, కృష్ణాడెల్టాకు నీటి ఇబ్బంది యేమీ ఉండదని ఏఆవాంతరం వచ్చినా తట్టుకోగలందుకు తలపులు తలులెత్తే ఇంజక్షన్ క్రమంగా సన్నద్ధంగా ఉంచబడినవని యీయన హామీయిచ్చారు

కె యం పి, పార్టీ కార్యదర్శి హెచ్చరిక

ఆంధ్ర కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యదర్శి ముదలి వెంకటేశ్వరరావుగారి దినవ ప్రకటన చేస్తున్నారు - "కృష్ణానది ఆనకట్టకు ఆపద సంభవించవలదేనని, ఆందోళన అవసరమని, మొన్న మద్రాసు ప్రభుత్వం చేసిన ప్రకటనచూచి ఆశ్చర్యపడ్డాను ఆనకట్ట మొదటి దఫా పదిచోట్ల కొట్టుకొనిపోయింది ఆ ఆనకట్ట పునాదికి రెండుచోట్ల గండ్లుపడ్డాయి ఆనకట్టక అవతలప్రక్కన ఉన్న స్కిర్రిక్ హాల్ 15అడుగులపొడుగునకొట్టుకొనిపోయింది తలుపులుఎత్తేయింజక్ మార్గం,కొన్ని తలుపులు జప్పడ్డాయి అలాంటప్పుడు ప్రభుత్వం యీ నైఖరి అవలంబించడంలో ఉద్దేశ్యమేమో తెలియదు ఆనకట్టకు తీవ్రమైనసమస్య కల్గిందనడంలో సందేహంలేదు ప్రభుత్వం యీ విషయాన్ని లేలికగా త్రోసివేయకూడదు సకాలంలో మరమ్మతుపనులు పూర్తి చేయకపోతే ఆనకట్టకే ప్రమాదం కలగడం, కృష్ణాడెల్టాకు నీటిసరఫరా ఆగిపోవడం సంభవంకనుక ప్రభుత్వం ఆనకట్ట మరమ్మతులవిషయం తీవ్రంగా ఆలోచించడం అవసరం

ఈ 15 వ తేదీలోగా మరమ్మతులు పూర్తిఅవుతాయని ప్రభుత్వం తమ ప్రకటనలో తెలియపరచింది కాని, మరమ్మతుపనులు యింతవరకు భగ్నం మాత్రమే అయినవి యిది యిలాఉండగా 18 వ తేదీ ఉదయం కృష్ణానదీ నీటిమట్టం మళ్ళీ 6 అడుగుల 2 అంగుళాలు పెరిగింది గత పోయరకాలం నుంచీ మరమ్మతుపనుల నిలిచేయబడినవి నీటిమట్టం కనీసం 4 అడుగులైనా తగ్గితేగాని పని ప్రారంభించ వీల్లేదని అధికారులు అంటున్నారు ఇంతవరకూ జరిగిన సగంపనిగూడా యీ వరదలో కొట్టుకొనిపోయే ప్రమాదం ఉన్నది ఈ ఋతువులోగా పని పూర్తికావేమోనని రైతులు భయపడుతున్నారు ముఖ్యమంత్రి ఇరిగేషన్‌మంత్రి చీఫ్ ఇంజనీరు సమస్య తీవ్రమైనదేనని తెలిసిన తరువాతేగూడా ఆనకట్టనుచూడాలని అనుకోకపోవడం చాలా శోచనీయం కృష్ణా డెల్టాకంతకూ నీటి సరఫరాను భగ్నంచేసే ఈ తీవ్రపరిస్థితిని యిప్పటికైనా గమనించి, సత్వరమే తగుచర్య తీసుకోవాలని, ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

వెటర్నరీ కాలేజీలో విద్యార్థుల ప్రవేశం

మదరాసు, జూన్ 12: మదరాసు వెటర్నరీ కాలేజీలో 1952 53 సంవత్సరము నకు వెటర్నరీ లైవుస్టాక్ ఇన్‌స్పెక్టర్ల తరగతిలో 59 మందికి మించకుండానూ బి వి యస్ సి డిగ్రీ తరగతిలో 60 మించకుండానూ బయటవారైన విద్యార్థులను యుద్ధసేవ చేసినవారితో కలిపి చేర్చుకోవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది

సల్గొండ మునిసిపాలిటీ ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 10 సల్గొండ మునిసిపాలిటి నియోజకవర్గాలన్నీ జూన్ 26 తేదీలోగా తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని ముఘల్, నిజాం అక్షేంశాలు.

రేడియో

జూన్ 17 మంగళవారం

విజయవాడ ఉ॥ 7-15 నుంచి 7 30 మద్రాసు బి వలె మ॥ 1-30 మద్రాసు ఎ వలె 2 వ మద్రాసు బి వలె సా॥ 4 రి 5-30 వి శేషంతలా రాఘవన్ 5-50 కె వి రెడ్డి వయోలిన్ 6 20 రి 6 30 నుంచి 7-15 గ్రామస్థులకార్యక్రమం 7 30 సంగీత శిక్షణ 7-45 మన కర్ణాటకాలు ప్రయాగ కోదండరామశాస్త్రి రూపకం రా॥ 8 శేషంతలా రాఘవన్ 8-35 కె వి రెడ్డి వయోలిన్ 9 15 దక్షిణభారతంలో తొళ్లపరిశ్రమ ఎ వి సుబ్బరామయ్య ఆంగ్లప్రసంగం

హైదరాబాదు ఉ॥ 7 15 టి టి సీతా 8 15 ధజల్ 8 25 ఖ్యాల్ తోడి 8-40 వయోలిన్ 8-50 తుమ్రి ॥ 12-30 నుంచి 1 1-10 1-40 రి సా॥ 6 15 దాద్రా ఘజల్ 6 25 వయోలిన్ 6-35 ఖ్యాల్ పూరియా ధనశ్రీ 6 45 7-15 గ్రామసీమ ఎం శ్రీరామవాగ్గేయకారులు సీతా వలి వి మూర్తిక్యాంపు రూపకం 'తీర్థం' రా॥ 8-15 నా చిన్నవాటి హైదరాబాదు పండిత సభిలు ధాపాటి వెంకటరమణాచార్యులు ప్రసంగం 8-30, 8-40, 9-30 పాటలు

మద్రాసు ఎ ఉ॥ 7 స్వాగతం 7 30 మధుర టి సీతారామన్ మ॥ 12 30 అర్ శేషమణి 1 మహాలింగం డలి 1 30, 1-50 రి 2 30 నీలమ్మా కడంబ సా॥ 5-30 తిరువెల్లూరు రాఘవన్ 6 20 మహారాజాపురం వి సోదం డరామన్ 7 రి 7-45 మాయవరంవి వి కృష్ణయ్యర్ గాత్రం, ఆర్ కె వెంకట్రామన్ వయోలిన్, తంజావూర్ ఆర్ నారాయణస్వామిపిళ్లై మృదంగం 10 రి

మద్రాసు బి 7-15 రి 7-30 మదరాసు వలె మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మద్రాసు ఎ వలె 1 1-40 రి, 2-10 హిందీపాఠం 2-30 మదరాసు ఎ వలె సా॥ 4 ఎ హేమలతి 4 30 రి-30 మద్రాసు ఎ వలె 6-20 రి 6-30, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 'భారతనాటకరీతులు' పిఠా టి రామచంద్ర ప్రసంగం 7-45 మద్రాసు ఎ వలె 9 30 ఎస్ బాలసుబ్రహ్మణ్యం 10 మద్రాసు ఎ వలె

క్రీడారంగం

ఒలింపిక్ హాకీ జట్టుపై మద్రాసు జట్టు గెలుపు

మద్రాసు, జూన్ 14: ఈ నెల 8 వ తేదీ చేపాక్ ఎం సి సి గ్రౌండ్సులో జరిగిన ఎగ్జిబిషన్ హాకీ పోటీలో మద్రాసు జట్టు సీల్స్‌కీ ఒలింపిక్ పోటీలకు ఎన్నుకోబడ్డ భారతీయ హాకీ జట్టును ఓడించింది (1-0) ఆట చాలా ఉత్సాహకరంగా జరిగింది మద్రాసు జట్టు ఎంతో నైపుణ్యాన్ని చూపి గెలుపును అర్జించుకుని పించుకున్నారు మద్రాసు జట్టు ఇన్‌సైడ్ లెఫ్ట్ ఆయిన సుబ్రమణ్యం ఒక్క గోలును చేశాడు

ఒలింపిక్ జట్టులో కొత్తదుల భాగానే ఉన్నదికాని, ఫార్వర్డ్ ఆట తృప్తికరంగా లేనట్లు తోచింది ఉధాం సింగ్, బల్బీర్ సింగులు చాలా విజృంభించే ఆటలు కాని మద్రాసు జట్టు రైట్ బాక్ స్కాట్‌లాన్ సమర్థతతో కాపాడాడు చివరిక్షణంలో ఎట్లాగయినా గోలుచెద్దామని ఉధాంసింగ్ ఎంతో వేర్పుతో బంతి తీసుకుని వచ్చి గోలులోకి తన్నాడు కాని అదిపైకి ఎగిరి, గోలుకుపైగా వెళ్ళింది

ఎం యు సి ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 14 ఎం యు సి క్లబ్ వార్షికోత్సవ ఫుట్‌బాల్ పోటీలలో ఈనాడు తంజావూర్ యునైటెడ్ క్లబ్ జట్టు మద్రాసు మినర్వా క్లబ్ జట్టుతో డ్రా చేసింది ఎవ్వరు గోలు చేయలేదు

మద్రాసు చతురంగర పోటీలు

మద్రాసు జూన్ 14 వి పి హాలులో జరుగుతున్న మద్రాసు రాష్ట్ర చతురంగం చాంపియన్‌షిప్ పోటీలలో నేటి ఆటలఫలితాలు ఈ విధంగా ఉన్నవి

పి తిమ్మాబొట్లు టి ఆర్ జయరాంనూ, ఎ తిలక్ టి ఎస్ నారాయణన్‌నూ జి ఎస్ దీక్షిత్ సి తిమ్మాబొట్లునూ ఓడించారు పి తిలక్ ఎస్ వెంకటరామన్‌తోనూ, పి ఎస్ వైద్యనాథన్ టి ఆర్ జయరాంతోనూ డ్రా చేశారు

ఇప్పటికి 11 రౌండ్లు అయిపోయినవి

ఈ చతురంగం పోటీలు రాష్ట్ర చతురంగక సమితివారు ఎన్నికయిన వారిచేత నిర్వహింపబడుతున్నవి మొదట 15 మంది పోటీదార్లు వచ్చారుకాని, తరజాత ఇద్దరు పోటీలో పాల్గొనలేక పోయినారు ఆట అంతర్జాతీయ పద్ధతిలో జరుగుతున్నది అంటే ఇందులో మస్తు ఉండదు

పోటీలు 'లీగ్' పద్ధతిలో జరుగుతున్నవి పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ మిగిలిన పోటీదార్లందరితోనూ ఆడవలసి ఉంటుంది అంటే ప్రస్తుతం ఆడుతున్న 13 మందీ మిగిలివర్గాలతో తలా పన్నెండు ఆటలను ఆడాలన్నమాట గెలిచినవారికి 1 పాయింటు ఇస్తారు 'డ్రా' అయితే చెరొక అర పాయింటు ఇస్తారు 12 పోటీలు ఉన్నవి కనుక ఎవ్వరికయినా 12 పాయింట్లవరకూ సంపాదించే అవకాశం ఉన్నది ఆట చివరకు వరికెక్కువ పాయింట్లవస్తే వారు చాంపియన్‌గా నిర్ణయించబడతారు ఒకరికన్నా ఎక్కువమందికి పాయింట్లు సమానంగా వస్తే కాళ్లలో పోటీ ఏర్పాటుచేసి చాంపియన్‌ని నిర్ణయిస్తారు

ఇప్పటికి 10 పాయింట్లను సంపాదించుకునే అవకాశం ఎస్ సూర్యనారాయణ (విజయవాడ) పి తిలక్ (రేపల్లె), జి ఎస్ దీక్షిత్ (పిఠాపురం), ఎస్ వెంకట్రామన్ (మదరాలు) లకు ఉన్నది

ఇంతవరకూ పోటీదార్లకు ఈ కింది విధంగా పాయింట్లు వచ్చినవి -

ఎస్ సూర్యనారాయణ 7, జి ఎస్ దీక్షిత్ 7, ఎస్ వెంకటరామన్ 6 ఎ తిలక్ 6, టి ఆర్ జయరాం 6, జి కుటుంబరావు 5, ఎ వి క్రిరాములు, ఎ ఎస్ వైద్యనాథన్ 5 సి తిమ్మాబొట్లు 4, టి ఎస్ నారాయణన్ 3 ఆర్ గణపతి 3 టి ఎస్ కృష్ణన్ 1 కె వి నీలకంఠం 0

ఇంకా మిగిలిన పోటీదార్లు ఈ కింది విధంగా పాయింట్లు సంపాదించుకున్నారు

ఎస్ సూర్యనారాయణ 7, జి ఎస్ దీక్షిత్ 7, ఎస్ వెంకటరామన్ 6 ఎ తిలక్ 6, టి ఆర్ జయరాం 6, జి కుటుంబరావు 5, ఎ వి క్రిరాములు, ఎ ఎస్ వైద్యనాథన్ 5 సి తిమ్మాబొట్లు 4, టి ఎస్ నారాయణన్ 3 ఆర్ గణపతి 3 టి ఎస్ కృష్ణన్ 1 కె వి నీలకంఠం 0

ఐర్లండ్ జట్టుపై ఇండియా గెలుపు

డబ్లిన్, జూన్ 14 ఇండియా జట్టూ ఐర్లండ్ జట్టూ ఇక్కడ నిన్న నేడు జరిగిన రెండు రోజుల క్రికెట్ పోటీలో ఒక ఇన్నింగ్స్ మీద 9 పరుగుల తేడాతో ఇండియా గెలిచింది ఇండియా మొదటి ఇన్నింగ్సులో 304 పరుగులను చేయగా ఐర్లాండు మొదటి ఇన్నింగ్సులో 126 పరుగులనూ, రెండవ ఇన్నింగ్సులో 169 పరుగులనూ మాత్రమే చేయగలిగింది

ప్రపంచ గ్లయిడింగ్ రికార్డు

లండన్, జూన్ 14 యుద్ధకాలపైలట్ యొకమెంకో 393 మైళ్ళను గ్లయిడర్‌లో ప్రయాణంచేసి, గ్లయిడర్ దూరంలో కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడని సూస్కోడేమో చేడు ప్రకటించింది ఇప్పటివరకూ ఉన్న ప్రపంచ రికార్డును సోవియట్ గ్లయిడర్ పైలట్ పావ్‌స్టోవ్

రైల్లోనుంచి పారీకి నేరస్తుని ప్రయత్నం

క్రిందకు ఉరికినందున బలమైన గాయాలు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము జూన్ 13 నిన్న కేసు విచారణ నిమిత్తము జామి చిన్నయ్య అనే నేరస్తుడిని రైలులో ఈ ఊరు కేసుకు పన్తూండగా రైలుపెట్టె పాకీడాడి అద్దం పగలగొట్టి తప్పించుకు పోదామని రైలులోంచి దూకేశాడు ఆ దూకటంలో రైలుపట్టాలపక్కన గుంటలో పడటంచేత అతనికి తీవ్ర గాయాలు తగిలి పరుగెత్తి పారిపోలేక పోయాడు పోలీసువారు అతన్ని మళ్లీ అరెస్టుచేశారు జామి చిన్నయ్య ఇది వరకు ఐదు కేసులు అనుభవించాడు

శ 186-X32 TL

చేమగ్గము, మరమగ్గముల గుడ్డమీద ఇంపిన్ రోలర్ ప్రింటింగుతో ప్రశస్తమైన నమూనాలు అద్దకము చేయుటలో దక్షిణఇండియాలో మాది ప్రధానసంస్థ

రాయచోటి తాలూకాలో శిస్తువసూళ్లు

వచ్చే ఫసలీకి వాయిదా వేయాలని విజ్ఞప్తి

కడప జూన్ 10 వ ఆదినారాయణరెడ్డి ఎం ఎల్ ఎ గారి లేఖ వ్రాస్తున్నారు

"రాయచోటి తాలూకాలో 4 అణాలు అంతకుపైన పండిన పొలాలకు శిస్తులు వసూలుచేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది అనావృష్టిగ్రామాలలో కరణాలు, ఏ కారణంవల్లనైతే నేం పండిన పంటకు మించి లెఖ్ఖలు వ్రాశారు ఈ లెఖ్ఖలను ఆధారంగా తీసుకొని ప్రభుత్వం యిలా ఉత్తర్వులు చేయడం సబబుగాదు క్షేమపరిస్థితులవల్ల పెద్దపెద్ద రైతులే చితికిపోగా బీదరైతుల సంగతి చేరుగా చెప్పనవసరంలేదు ఇటవలమవ ముఖ్యమంత్రి అన్నట్లు "పెళ్లాం మెళ్లో నగలు అమ్మి శిస్తులుకట్టండి' అని అధికారులు బలవంతపెడితే కట్టే తాహతులేదు కనుక శిస్తులు ఎగగొట్టడం మినహా రైతులు చేయగలిగిందేమీ లేదు ఎవరిదగ్గరైనా నగలుంటే, అవి యీవారికే, ప్రతుకువెళ్లబుచ్చడానికి, బ్యాంకులలో కుదవపెట్టబడినాయి కాబట్టి యీ పరిస్థితులలో ప్రభుత్వం శిస్తువసూళ్లకు పట్టిడిచేయక వచ్చేఫసలీకి శిస్తులు వసూలు వగైరా అన్నీ వాయిదా వేయడం మంచిది"

కామపీడితుల సహాయార్థం నాటక ప్రదర్శనలు

రాజమండ్రి గౌతమీ జీవకారుణ్యసంఘ కృషి

రాజమండ్రి, జూన్ 9 రాయలసీమ కామపీడితుల సహాయార్థం రాజమండ్రి గౌతమీ జీవకారుణ్య సంఘమునకు కొంత డబ్బు వసూలుచేసి ఇచ్చే నిమిత్తం, రాజమండ్రి ఫ్రెండ్స్ అసోసియేషన్ యాజమాన్యాన మే 30 వ తేదీన పాలకొల్లులో భమిడిపాటి కామేశ్వరావుగారి, 'పెళ్లి త్రయినింగ' 'మాయలమాలోకం' నాటకాలు పాయ్ అండ్ పార్టీవారు ప్రదర్శించారు ఈ ప్రదర్శన వల్ల వెయ్యి రూ లపై చిలుకు వచ్చాయి ఖర్చులు పోను మిగతా సొమ్ము జీవకారుణ్య సంఘమున కిచ్చే ధమని ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు తెలియజేశారు

16 వేల రూ ల వసూలు

తెనాలి, జూన్ 9, గుంటూరులోని యం జి కోలు రాయలసీమ క్షామ నివారణ నిమిత్తం తెనాలిలో వెంకటేశ్వర టాకీసు హాలులో మార్డహోన్ అను నాటక ప్రదర్శనం చేశారు 16,00,0 ల రూపాయిలు వసూలు కాబడినవి నాటక ప్రదర్శనాన్ని గూర్చి స్థానిక నటశేఖరులు శ్రీ స్థానం నరసింహారావుగారు నటకులను ప్రశంసించుచూ మాట్లాడారు గుంటూరుజిల్లా క్షామ నివారణ సహాయకసంఘం తరపున హుజూరు సిరస్తాదారుగారైన డి వి సుబ్బారావుగారు కృతజ్ఞతాభివందనా లర్పించారు (స్వ వి)

ప్రొద్దుటూరు క్షామనివారణ సంఘం

ప్రొద్దుటూరు, జూన్ 11 ఈతాలూకా ఐక్యక్షామ నివారణ సంఘాధ్యక్షులగు పి యర్రమని రెడ్డిగారి అధ్యక్షతన యిటీవల యిచట ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో, పట్టణ క్షామనివారణసంఘం యేర్పాటు చేయబడింది ఈ సంఘకార్యవర్గమునకు కె యస్ సుబ్బారావుగారు అధ్యక్షులు డా॥ జి వెంకటరెడ్డి కె రామయ్యశెట్టిగారలు ఉపాధ్యక్షులు జనాబ్ బేగ్ హుస్సేన్ సాహెబ్ ఎ పంజీవరెడ్డిగారలు కార్యదర్శులు ఎ ఆదినారాయణరెడ్డిగారు కోశాధికారి మరి 15 మంది సభ్యులు ఎన్నికైనారు

తాడిపత్రిలో శాసనసభ సభ్యులకు సన్మానం

తాడిపత్రి, జూన్ 10 ఈ జిల్లా నుంచి రాష్ట్రశాసనసభలకు ఎన్నికైన సింగరాజు రామకృష్ణ యం ఎం ఎల్ సి చిల్లా సుబ్బారాయుడు ఎం ఎల్ ఎ టి లక్ష్మీనారాయణరెడ్డి ఎం ఎల్ ఎ లు యీ నెల 7 వ తేదీన యీ తాలూకా ఉపాధ్యాయులు అనంతపురం మున్సిపల్ హైస్కూల్ పర్యవేక్షకులు రామాచార్యులుగారి అధ్యక్షతన సభ జరిపి సన్మానం చేశారు సన్మానపత్రములకు సమాధానం చెబుతూ, యుపాధ్యాయుల కష్టాలు తీర్చుటకు శాయశక్తుల కృషిచేస్తామని శాసనసభా సభ్యులు హామీయిచ్చారు

తెనాలిలో కళా సమితి ప్రారంభోత్సవం

తెనాలి జూన్ 9 తెనాలిలో కళా సమితి ప్రారంభోత్సవం స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ పంతులుగారిచే జరుపబడింది యల్ రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీనివాసరావుగారు నివేదిక చదివి వినిపించారు కళా సమితి తరఫున ఉత్తమ నాటికలు ప్రదర్శించి సంఘ విద్యాసేవ గావించుటకు నిశ్చయించబడెను (స్వ వి)

అనంతపురంజిల్లాలో క్షామనివారణ పనులు

ముఖ్యమంత్రికి కలెక్టరునివేదిక

అనంతపురం జూన్ 14 మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు నిన్న యిచ్చటికి వచ్చినప్పుడు జిల్లాలో క్షామ ఫలితాలను గురించి క్షామ నివారణ పనులను కొనసాగించవలసిన ఆవశ్యకతను గురించి, స్థానిక అధికార అనధికార ప్రముఖులతో చర్చించారు జిల్లాకలెక్టరు టి జె జేమ్స్ జిల్లాలో క్షామనివారణపను లెలా సాగుతున్నదీ, యింతవరకు ఎంత డబ్బు ఖర్చయిందీ వివరాలతోసహా, ముఖ్యమంత్రికి నివేదించారు

ఆ నివేదికలో ఇలా తెలుపబడింది "జిల్లాలో ప్రస్తుతం 869 గంజికేంద్రాలు పనిచేస్తున్నవి రోజు సగటున 84590 మందికి గంజి లభిస్తున్నది గంజి కేంద్రాల నిమిత్తం మే 31 వరకూ 1,10 382 రూ లు ఖర్చు యేయబడినది సబ్సిడీ స్కీముక్రింద 337 మంచి నీటి బావులు లోతు చేయబడినవి బావికి 150 చొ॥ యిందుకు 27492 రూ లు ఖర్చు పెట్టబడినది 1097 టన్నులు కొండగడ్డి, 25 టన్నుల వరిగడ్డి దిగుమతి చేయబడింది 12 గడ్డి కేంద్రాల ద్వారా పశువులకు గడ్డి సప్లయి చేయబడుతున్నది

ఋణాలు భూమి బాగు చేసుకొనే నిమిత్తం ఋణాలు కావలెననికోరుతూ వచ్చిన దరఖాస్తులలో 426 దరఖాస్తులు పరిష్కరించి చేయబడినవి ఈ దరఖాస్తులపై మంజూరు చేయబడిన ఋణాల మొత్తం 117882 వ్యవసాయపు పనుల ఋణాల నిమిత్తం 4086 దరఖాస్తులను మంజూరు చేస్తు మొత్తం 8 16 687 రూ ఋణము లివ్వబడినవి జీవనభృతి ఋణములక్రింద 7693 మందికి రి 86 370 రూ లు యివ్వడమైనది గడ్డి కొనుక్కొనేందుకు పంపు పెట్టలను యేర్పాటు చేసుకొనేందుకు, ఉదారంగ ఋణాలివ్వబడినవి

మొత్తంమీద యీ తేదీవరకు 12346 దరఖాస్తుల మంజూరుచేసి 1677430 రూ లు ఋణా లివ్వడం జరిగింది ఇంకా 80 వేల దరఖాస్తులు పెండింగులో ఉన్నది

క్షామనివారణపనులు 66 ఎ డబ్ల్యు డి పనులు, 85రోడ్డుపనులు 141 మైనరు ఇరిగేషన్ పనులు 10 చెరువు మరమ్మతుపనులు 226 బావులపనులు, - ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటన్నింటికి 3810228 రూ లు ఖర్చు అంచనా వేయబడినదని, వారానికి 79983 మంది కూలీలు యీ వివిధ రకాల పనులతో పనిచేస్తున్నారని, యింతవరకు రి పి డబ్ల్యుడి పనులు 4 రోడ్డుపనులు 32 మైనరు ఇరిగేషన్ పనులు, 1 చెరువు మరమ్మతుపని 217 బావులపనులుపూర్తి చేయబడినవని, మిగతావి కొనసాగుతోందన్నియింతవరకు యీ పనులక్రింద 794629 రూ లు ఖర్చైనట్లు నివేదికలో పేర్కొనబడినది

గుంటూరు పట్టణ సాహిత్యకార్ గోష్ఠి

గుంటూరు జూన్ 9 ఈపట్టణంలో నూతనంగా స్థాపింపబడిన సాహిత్యకార్ గోష్ఠి సమావేశం నిన్న సాయంకాలం పిల్లలమర్రి వెంకట హనుమంతరావుగారి అధ్యక్షతను శ్రీజమ్మలమడక మాధవరాయశర్మగారి గృహంలో జరిగినది శ్రీమాధవరాయశర్మగారు ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు రచించిన 'మాధురీదర్శనమ్' గురించి వ్యాసం వ్రాసి చదివారు శ్రీసుబ్బారావుగారు రచించిన 'రమ్యాలోకం' మీద వ్యాఖ్యానంచేసి సాహిత్యదార్శికులలోను లాక్షణికులలో శ్రీసుబ్బారావు గారి స్థానం నిరూపించారు

శ్రీవారణాసి రామమూర్తి (రేణు) గారు తమ హిందీప్రసంగములో తాము శ్రీసుబ్బారావుగారు రచించిన తృణకంకణము' 'రమ్యాలోకము' పరిశీలించి వామనీయం యిప్పుడు వారి 'మాధురీదర్శనమ్' లో పరిచయ మేర్పడిందని అన్నారు

అధ్యక్షులు శ్రీహనుమంతరావుగారు మాట్లాడుతూ శ్రీ సుబ్బారావుగారు నవ్యతెలుగు కవిత్వపు నిర్మాతల్లో ప్రథములనియు వారికి లాక్షణికులు కావలయునని అకాంక్ష కలిగిందన్నారు

నంద్యాలతాలూకా గ్రామపంచాయితీ అధ్యక్షుల సమావేశం

నంద్యాల జూన్ 12 నంద్యాల తాలూకా గ్రామపంచాయితీ అధ్యక్షుల సమావేశం నిన్న ఇచ్చటజరిగింది చాలమంది పంచాయితీ అధ్యక్షులు సమావేశానికి వచ్చారు ఎడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసరు ఎ కొండారెడ్డిగారు సమావేశానికి అధ్యక్షతవహించారు నంద్యాల డిప్యూటీ పంచాయితీ ఆఫీసరు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులుగారు 1950 మద్రాసు గ్రామపంచాయితీ చట్టములోని ముఖ్యమైన విషయాలను తెలియజేస్తూ అంగుళం సంబంధించిన నిబంధనలు వివరించి గ్రామాభ్యుదయానికి విశేషంగా కృషిచేయడానికి నూతనగ్రామపంచాయితీ చట్టం సదవకాశాలను కలుగజేస్తున్నదని అందువలన పంచాయితీల ద్వారా ప్రజాసేవచేయవలసిదని చెప్పారు సమావేశంలో గ్రామపంచాయితీ అధ్యక్షులు అధికారుల సహకారంతో చేయవలసిన కృషినిగురించి నిరయించుకొన్నారు నంద్యాల డిప్యూటీపంచాయితీ ఆఫీసరు వారి అభివందనములతో సమావేశం ముగిసింది.

లేబరుస్కూళ్ల ఉపాధ్యాయులకు పెన్షన్ సదుపాయం

తాత్కాలిక ఉద్యోగాలను ఖాయపరుస్తామని విద్యామంత్రి తూగో జిల్లా ఉపాధ్యాయసభ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ జూన్ 12 లేబరు స్కూళ్ళలో పనిచేయు ఉపాధ్యాయులు యిబ్బందుల క్రమేపీ తొలగించడానికి ప్రభుత్వం పూనుకొన్నది ఇంతవరకూ చాలా మంది ఉపాధ్యాయులు 20 యేండ్లు పాటు, అంతకుపైగా, పని చేస్తున్న వారికి ఉద్యోగాలు తాత్కాలికంగానే ఉంటున్న మాట నిజము ఇందువల్ల ఉద్యోగం నుంచి రిటైర్ అయిన ఉపాధ్యాయులకు పెన్షన్, తదితర సదుపాయాలు లభించడం లేదు తాత్కాలిక ఉపాధ్యాయులలో సగానికి సగంమందిని పర్మనెంటు చేస్తు ప్రభుత్వం లోగడ ఉత్తర్వులు జారీ చేసింది మిగతా సగంలో సగంమందిని పర్మనెంటుచేస్తు యిటీవల ఉత్తర్వులు జారీచేసింది మిగతా ఉపాధ్యాయులు గూడా త్వరలోనే పర్మనెంటు చేయబడతారు ఉద్యోగం పర్మనెంటు కాకుండానే రిటైర్ అయిన ఉపాధ్యాయులకు పెన్షన్ సదుపాయం కల్పించబడుతుంది అని మద్రాసు ప్రభుత్వ విద్యామంత్రి యం వి కృష్ణరావుగారు నిన్న ఉదయం, కొవ్వూరులోని వేములకూర్మయ్యగారి అధ్యక్షతను జరిగిన తూర్పు గోదావరి జిల్లా లేబరు స్కూళ్ళ ఉపాధ్యాయుల 6 వ మహాసభలో చెప్పారు

ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ డి మహాలక్ష్మిగారు హరిజనాభ్యుదయశాఖా మంత్రికిని ఎభాధ్యక్షులకును రెండు సన్మాన పత్రములను సమర్పించారు ఉపాధ్యాయులకుగల యిబ్బందులను, కోరికలను అందు పేర్కొని, వాటిని తీర్చవలసిందిగా కోరారు ప్రేక్షకులుగా విద్యాశాఖోద్యోగులు, డివిజనల్ ఆఫీసరు, వయోజన విద్యా స్పెషల్ ఆఫీసరు, డిస్ట్రిక్టు బెల్ఫేర్ ఆఫీసరు మొదలగువారను, కళా పంక్ట్రావుగారును, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు మల్లీపూడి పళ్ళంరాజు, జిల్లాబోర్డు అధ్యక్షుడు మారిన వరసన్నగార్లును, యింకా పెద్దలును, సభకు హాజరైనారు

సభ వారంభించుచు మంత్రి శ్రీ కృష్ణారావుగారు ఈ యొక్క హరిజన కార్యమును నిర్వహించుటకు తప్పనిసరిగా యిచ్చుటకు వచ్చి హరిజనోద్ధరణమునకు తొమును, ప్రభుత్వమును ఎల్లపుడును ప్రముఖస్థానము నిచ్చుచు సంతోషపూర్వకముగా సీ సభను ప్రారంభించుచున్నామని అన్నారు హరిజనోద్ధరణ విషయం ప్రస్తావిస్తు యికనుంచి హరిజనులు స్వయంకృషి పైనే ఆధారపడి ప్రభుత్వ సహకారంతో పైకి రావలెనని హెచ్చరించారు

"మహాత్ముని దయవలన అస్పృశ్యతలను పదముపోయి, హరిజనులను పవిత్రజనామేర్పడినది కాంగ్రెసు ప్రభుత్వములో హరిజనోద్ధరణకు పెక్కు శాసనములు చేయబడుతున్నవి భారత రాజ్యాంగ విధానములో అందరితో పాటు హరిజనులకు సర్వసమానత్వము సంగబడినది వారికి కొన్ని విషయములలో ఆధిక్యత గూడా యివ్వబడినది సివిల్ డిజెబిలిటన్ అక్టు ప్రకారముగా అస్పృశ్యత పాటించుట శిక్షార్హమైనది

కాంగ్రెసు ప్రయత్నంవల్ల హరిజనులు ఉన్నతస్థితికి ఇతరులతో సమానస్థితికి తేబడినారు ఇంకను వారికి సౌకర్యములు కలిగించుటకు, ప్రభుత్వము నిత్యము వారికి కలయిబ్బందులను గ్రహించుచు, వాటిని తీర్చుటకు యత్నించుచున్నారు లేబరుస్కూళ్ల ఉపాధ్యాయుల విషయం ప్రస్తావిస్తూ యిలా అన్నారు

లేబరు స్కూళ్ళలో ఉపాధ్యాయులు తాత్కాలికోద్యోగులుగా 20 సంలు, యింకను దీర్ఘకాలము సర్వీసు చేసి పెన్షనుగాని, మరియొక భృతిగాని లేక రిటైరయిపోవుట నిజము విచారకరమైనది ప్రభుత్వము దీనిని తెలిసికొన్నది అందువల్ల, ఇదివరలో ప్రభుత్వపు తుత్తరువు ప్రకారముగా, తాత్కాలిక సర్వీసులో నుండినవారిలో సగమువుందిని పర్మనెంటు చేయడమైనది మళ్లీ గతమాసములో మిగిలినవారిలో సగమువుందిని పెర్మనెంటు చేయవలసినదని ఉత్తరవులు చేయబడినవి ఆ ప్రకారము జరుగుతుంది త్వరలో శేషించిన వారికికూడ స్థాయిత్వము కలుగగలదని ఆశిస్తున్నాను ఇంతేకాకుండ, ఏ పెన్షనులేకుండ వయస్సు ముదిరినందువల్ల ఉపాధ్యాయిత్వమునుండి విరమించినవారి విషయములోకూడ ప్రభుత్వమాలోచించి అట్టి పెన్షను వారికిచ్చేటట్లుగా చూస్తుంది రిటైరైపోయిన వారికికూడ యీ సహాయము చేకూరగలదు ఇంకను చేయవలసిన సౌకర్యములే మున్నప్పటికి ప్రభుత్వముతప్పక ఆలోచించి తగు రీతిగా వర్తించగలదని చెప్పగలను

మరియొక్క విషయము—ఇప్పుడు చేయబడుచున్న సౌకర్యములలో ముఖ్యమైనది ఈ లేబరు స్కూళ్ళలో గల సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు ఉన్నతిస్థాయిలోనికి పోవుటకు సంకల్పింపబడి ఒక ఉత్తరువు చేయబడినది వీరిలో తిరిగినవారికి జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఉద్యోగములిచ్చుటకు అవకాశ మీయబడినది కాబట్టి ప్రభుత్వము చేయుచున్న సౌకర్యములకు సహకరించుచు, తాము ఉన్నతిస్థితిలోనికి వచ్చుటకు చేయవలసిన యత్నము తనమీద ఆధారపడియున్నదని మంత్రి కృష్ణారావుగారు తెలియజేశారు

పిమ్మట సభాధ్యక్షుడు శ్రీ కూర్మయ్యగారు మారిజనోద్ధరణ విషయములో సంఘసంస్కరణోద్యమము ప్రారంభమైనప్పటినుండియు బ్రాహ్మణులే దీనికి కారకులనియు వేదములు పురాణములు, మనుస్మృతి యిత్యాదులలో వెచ్చటను పంచమకులమని చెప్పబడలేదనియు, బ్రిటిష్ ప్రభుత్వాగమనమునుండియే పంచములనెడి పేరు జాతి ఏర్పడినదనియు, సర్వసమానత్వము అచారాలా పూర్వకముగా పోయినప్పటికిని దానిని ఉద్ధరించుటకు తిరుగ బ్రాహ్మణులే ముందంజవేసి సంఘ సంస్కరణోద్యమ వాయకులై ప్రయత్నించిరనియు, దానికి తోడుగా కాంగ్రెసు ఉద్యమము బయల్దేరి రాజకీయము సాంఘికమునకు ముడిపెట్టినందువల్ల హరిజనోద్ధరణము బలపడి వేడు కాంగ్రెసుమూలమున ప్రభుత్వము ఉన్నతస్థితికి వచ్చినని చెప్పారు ఈ మంత్రి కృష్ణారావుగారు హరిజనాభ్యుదయశాఖకు తగిన మంత్రియనియు, ఆయనద్వారా యింకను హరిజనులకు మేలు కలుగగలదని కూర్మయ్యగారన్నారు

కొత్త హైస్కూళ్లకు ప్రభుత్వానుమతి

డివిజనల్ ఇన్‌స్పెక్టరు వివరణ

విజయవాడ, జూన్ 10 తిరువంతపురము సహకారి ఆర్థిక స్థోమతు సరిగా లేకపోవటము వలన ఈ సంవత్సరము కొత్తగా ప్రారంభింపదలచిన కొన్ని హైస్కూళ్లకు ప్రభుత్వం అనుమతి నిరాకరించవలసి వచ్చిందని స్కూళ్ల డివిజనల్ యిన్‌స్పెక్టరు శ్రీ రంగారావు వాయుడుగారు ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు

ముఖ్యంగా యీ రోజులలో ఉపాధ్యాయుల కొరత మరీ తీవ్రంగా యున్నదని అనుమతి నిరాకరణకు, యిదిగూడ ఒక కారణమని అన్నారు

ఆంధ్ర వ్యాయామకళాశాల స్థాపన ఒక సుదీర్ఘమైనదని సుశిక్షితులయిన వ్యాయామ శిక్షకులు లేరనే కొరతను కొంతవరకు తీర్చగలదని గూడ అభిప్రాయం వెల్లడించారు

విజయవాడ పట్టణ ట్రాఫిక్ సలహాసంఘం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ జూన్ 12 విజయవాడ పట్టణ ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ ఈ నెల 9 వ తేదీన ఏర్పాటు చేయబడింది దీనికి జిల్లా కలెక్టరు శ్రీ కె శ్రీనివాసన్ గారు అధ్యక్షులు, ఈ కమిటీలో స్థానిక పురపాలక అధికారులు, పోలీసు, రెవిన్యూ అధికారులు, రిక్షా యజమానులు సంఘమువారి ప్రతినిధి లారీ, బస్సు యజమానుల సంఘ ప్రతినిధులు తదితరులు సభ్యులుగా ఉన్నారు ఈ కమిటీనుండి ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు వారు ప్రతి వారము పట్టణములోని ఒక ప్రదేశమును తనిఖీ చేసి అక్కడి రాకపోకలను క్రమబద్ధంగా కట్టుదిట్టం చేసేందుకు సూచనలు చేయాలని ఆదేశింపబడినది

విజయవాడలో ఎలెక్ట్రిక్ లైసుమెన్ దుర్మరణం

విజయవాడ, జూన్ 10 శ్రీ జేసుదాసన్ అను మునిసిపల్ ఎలెక్ట్రిక్ లైసుమెన్ మొన్న సాయంత్రము ట్రాన్స్‌ఫార్మరు పగిలి నూనె మీద బడుటవలన శరీరము కాలి తీవ్రముగా గాయపడ్డాడు వెంటనే ఆసుపత్రిలో చేర్చాగ తరువాత అతను ఆసుపత్రిలో మరణించాడు (స్వ వి)

కాంగ్రెసులో కాళేశ్వరరావుగారి పునః ప్రవేశం

విజయవాడ, జూన్ 13 శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు కాంగ్రెసులో తిరిగి చేరుటకు నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు మొన్న సాయంత్రం ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డిగారు శ్రీ కాళేశ్వర రావుగారిని వారి గృహంలో చూచి కొంతసేపు ముచ్చటించి వచ్చారు (స్వ వి)

నిజాం ఢిల్లీ ప్రయాణ ఖర్చులు

ప్రభుత్వం భరించలేదని ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూన్ 14 రాజప్రముఖ్ నిజాం ఉస్మాన్‌అలీఖాన్ ఇటీవల ఢిల్లీ జిల్లా వచ్చినందుకైన ఖర్చులను ప్రభుత్వం భరించలేదని ఆర్థికమంత్రి మేస్కోటే నిన్న శాసనసభలో బుచ్చయ్యగారి ప్రశ్నకు జవాబుగా చెప్పారు

కావలెను

ఏలేశ్వరం ప్రింటింగ్ ప్రెస్‌లో మిషనుల మెకానిజం తెలిసి, రంగు ముద్రణము చక్కగా చేయగల మెషీన్‌మెన్ కావలెను. స్కేలు 30 2-50 (E B) 1½ 65 పేరొందిన వంతలో కనీసము 10 సం॥ అనుభవము గలవారు యోగ్యతావతరణతో తమకు కావలసిన జీతము తెల్పుతు దరఖాస్తులు తిరుమలతిరుపతి దేవస్థానములు ఎక్జిక్యుటివ్ ఆఫీసరుగారికి తిరుపతికి ది 25 6-52నగాని అలోచనగాని చేయవలసినదు

(సం) సి అన్నారావు,
ఎక్జిక్యుటివ్ ఆఫీసరు
తిరుమల దేవస్థానములు తిరుపతి 12 6 52

ప్రకటన

విశాఖపట్నం ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్

ఇందుమూలముగ ప్రకటించుచున్నదేమనగ, మానేజింగ్ డైరెక్టరుకు సెక్రటరీగా ఉండిన శ్రీ సిహెచ్, గణేశ్వరరావు 1952 మే 21 వ తేదీ నుండి పస్పెండు చేయబడియుండుటచే పర్యవసులో లేదు

జి వి సుబ్బరాజు,
మానేజింగ్ డైరెక్టరు,
ఆంధ్రఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్
మానేజింగ్ ఏజంట్లు

వాక్స్‌పోల్

వస్తు శ్రేణి

కారు పాలిష్	హైడ్రాలిక్ బ్రేక్ ఫ్లూయిడ్
కారు క్లీనర్	రబ్బింగ్ కాంపౌండ్
లోహపు పాలిష్	వర్నిషర్ పాలిష్
పాదరక్షల పాలిష్	— వడువు గోధుమ, ముదురు టాన్

తయారు చేసినవారు

ది వాక్స్‌పోల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా 26

ప్రతినిధ్యము తీసికొనగోరువారు దిగువవారికి వ్రాయగోరెదము:

శ్రీ బి కె ఛెంగప్ప,
మెస్సర్సు గోవింద్ అండ్ ఛెంగప్ప,
289, పైనాబజారు, మద్రాసు - 1

1952 జూన్ 16 నుండి 20 వరకు కనెమెరా హోటల్, మద్రాసు వద్ద

పక్షిరాజావారి

కాంచన

(తెలుగు)

వేడు

ఆంధ్రదేశమున అన్ని ముఖ్యకేంద్రాలలోను

ప్రదర్శింపబడుచున్నది



Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras.